# రెడ్డి జాగృతి

రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

**రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవ ప్రత్యేక సంచిక**

జై రెడ్డి ! జై జై రెడ్డి !!

## రెడ్డి జాగృతి పేద రెడ్ల గొంతుకై ప్రతిధ్వనిస్తూ

## రెడ్ల హక్కుల పోరాటానికి పునరంకితం

## రెడ్ల అభ్యుదయం మా లక్ష్యం

బుట్టెంగారి మాధవరెడ్డి రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు




Reddy Jagruthi
The Power of Reddy's

ReddyJagruthi
www.reddyjagruthi.org.in
reddyjagruthi9@gmail.com
95330 99999
92909 06777



















హలో రెడ్డి.. చలో గజ్వేల్.


WE WANT
JUSTICE




జై రెడ్డి జై జై రెడ్డి

# రెడ్డి జాగృతి



# రెడ్డి జాగృతి

## ఒక సంక్షేమ సంఘం మాత్రమే కాదు ఒక విప్లవ నినాదం

రెడ్డి జాతి లో ఉన్న పేదల కోసం ఒక జెండాను ఎజెండాను తీసుకువచ్చిన ఏకైక సంఘం రెడ్డి జాగృతి ఉద్యమాల పురిటిగడ్డ తెలంగాణలో సామాజిక రుగ్మతల పై పోరాటం చేయడానికి ఎన్నో ఉద్య మాలకు పురుడు పోసింది. అగ్రవర్ణ పేదలుగా ఉన్నటువంటి రెడ్ల హక్కుల కోసం నినదించిన, పోరాడిన, కొట్లాడిన ,విజయం సాధించిన మొట్టమొదటి సంక్షేమ సంఘం రెడ్డి జాగృతి.

దశాబ్దాలుగా ప్రతి గ్రామంలో ఎన్నో సంక్షేమాలు అందించి స్తబ్దుగా ఉండిపోయిన కొన్ని వందల రెడ్డి సంఘాలను తట్టి లేపి పునర్జీవం పోసుకునేలాగా ప్రోత్సాహాన్ని ఇచ్చినటువంటి ఏకైక సంస్థ రెడ్డి జాగృతి పేదరికానికి కులం ఉండదు అది ఎవరి పంచన ఉంటే వాళ్లు ఈ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడే ఉంటారు.

ఏ కులంలో అయినా పదిమంది ధనవంతులు ఉన్నా, పాలించే వాళ్ళు ఉన్నా మిగిలిన 90 మంది కూడా అదే మాదిరి ఉంటారు అనే ఆలోచనతో పేదలను అన్ని రకాలుగా ఆదుకునే బాధ్యత ఉన్న ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదలను మాత్రం అన్ని సంక్షేమాలకు దూరంగా పెట్టడం అనేది గర్హనీయం.
ఏ కులంలో ఉన్న పేదవాడు పేదవాడే.

కులాన్ని అంటగట్టి పేదవాడికి పట్టాభిషేకం చేస్తే వాళ్ల ఆకలి తీరుతుందా? అవసరం తీరుతుందా ? మరి అగ్రవర్ణ పేదల సంగతి ఏమిటి అనే ప్రశ్న కి సమాధానం ఎప్పటికి దొరుకుతుందో ఊహకే అందటం లేదు..
ఏ కులంలో ఆయన ధనవంతుడు సహాయం చేయాలి అంటే ఎంతమందికి మాత్రం చేయగలుగుతాడు ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వాలు అయితే విస్తృతంగా చేయగలుగుతుంది.

అందుకోసమే అగ్రవర్ణ పేదల కోసం రెడ్డి కార్పొరేషన్ అనేది ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్ కి తగినన్ని నిధులు సమకూర్చడం ద్వారా అగ్రవర్ణాలలో పేదలుగా ఉండిపోయిన రెడ్డి కుటుంబాలకు సహాయం చేయడానికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది అనే ఉద్దేశంతో రెడ్లకు కార్పొరేషన్ ఉండాలి అని మొట్టమొదటిసారిగా డిమాండ్ చేసినటువంటి సంక్షేమ సంఘం రెడ్డి జాగృతి.

విద్యా, ఉపాధి, సంక్షేమ అవకాశాలలో తీరని అన్యాయం జరుగుతుంది మన బిడ్డలకి. ఆ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ప్రతిభకు పట్టం కట్టండి అంటూ పోరు సలిపిన మొట్టమొదటి సంస్థ రెడ్డి జాగృతి.మా బిడ్డలకు ప్రభుత్వ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయండి గురుకుల ఏర్పాటు చేయండి అంటూ ప్రభుత్వ ప్రతినిధులను కలిసి ఆ ఏర్పాటు దిశగా డిమాండ్ చేయడం జరుగుతుంది.

అర్హత ప్రవేశ పరీక్షలలో కూడా వయోపరిమితి పేరుతో కట్ ఆఫ్ మార్కుల పేరుతో మన బిడ్డలు అవకాశాలు కోల్పోయిన సందర్భాలలో ఆ సడలింపు కోసం పోరాటం చేసి కొన్నిట్లో విజయం సాధించడం జరిగింది. ఆర్థికంగా వెనుకబడిపోయిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఏర్పాటు చేయాలి అంటూ ప్రభుత్వానికి విన్నవించుకుంటూ కృషి చేయడం జరిగింది దాదాపు ఇందులో విజయం సాధించాము.

ప్రతిభావంతులైనటువంటి పేద రెడ్డి విద్యార్థులకు కూడా విదేశీ ఉన్నత విద్య కి అవసరమైనటువంటి ఒక 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలంటూ ప్రభుత్వాలను కోరడం జరిగింది ఇందులోను సఫలీకృతం అయ్యాము ఈ విషయంను గ్రామ స్థాయిలో తీసుకుపోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

వ్యవసాయ ఆధారిత మరియు పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నటువంటి మన రెడ్డి రైతులు ఎవరైనా ప్రమాదవశాస్తూ మరణిస్తే ఆ అన్నదాత కుటుంబానికి 10 లక్షల ప్రభుత్వ సాయం ఎక్స్గ్రేషియా గా ఇవ్వాలి అని కృషి చేయడం జరిగింది. అలాగే 60 సంవత్సరాలు నిండిన అన్నదాతకు పెన్షన్ గా 5000 రూపాయల గౌరవ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

తెలంగాణ వ్యాప్తంగా అత్యధిక మంది రైతులు గా ఉన్నటువంటి పేద రెడ్డి కుటుంబాలకు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేస్తూ చేదోడు వాదోడుగా ఉండాలంటూ ఇలాంటి మరెన్నో సంక్షేమ ఫలాలు ప్రతి పేద రెడ్డి బిడ్డకు అందించే విధంగా రెడ్డి జాగృతి నిరంతరం కృషి చేస్తుంది..





రెడ్డి రాజుల రాజధాని అయిన కొండవీడు కోట చరిత్రను తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుర్తు చేసే విధంగా ఆ కోటను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని జనవరి 26 వ తారీఖున జాతీయ జెండాను ఎగురవేస్తూ అప్పటి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.











**2016 ఫిబ్రవరిలో రెడ్డి జాగృతి ఉద్యమ ప్రస్థానంలో మొట్టమొదటి సభ వికారాబాద్ వేదికగా జరిగింది**

## 26-06-2016 రోజున ఇందిరా పార్క్ వద్ద జరిగిన రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




## తెలంగాణ అసెంబ్లీ ముట్టడి

మొట్టమొదటి సారిగా రాష్ట్రచరిత్రలోనే రెడ్లు మాకు మా హక్కులు కావాలని ఎంతో సహసో పెతమైన నిర్ణయం తీసుకొని అది అన్ని జిల్లా ముఖ్య నాయకులకి చెప్పి ఎలాగైనా అసెంబ్లీ ముట్టడించాలని అందరి ఆమోదయోగ్యంతో 2017లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది అప్పుడు ఎంతో మందికి దెబ్బలు తగిలిన మొక్కవోణీ దీక్షతో ధృడా సంకల్పంతో నిర్వహించడం జరిగింది ఆ మధుర క్షణాలని మీకు చిత్ర రూపంలో...




















# రెడ్డి మిలియన్ మార్చ్

తెలంగాణలో మొట్టమొదటిసారిగా రెడ్లు రెడ్డి మార్చ్ నిర్వహించడం జరిగింది హైదరాబాదులోని తెలంగాణ ఉద్యమం టైంలో ఎలాగైతే మిలియన్ మార్చ్ ట్యాంక్ బండి పైన జరిగిన ఉదంతం రెడ్డి మార్చ్‌కి స్ఫూర్తిగ నిల్చింది అసమయంలో అన్ని ప్రధాన న్యూస్‌చానెల్స్ పదే పదే చూపించాయి అప్పటి కొన్ని దృశ్యాలు మీకోసం...










అసెంబ్లీ ముట్టడి కోసం రెడ్డి మార్చ్ కోసం తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి తరలివస్తున్న సందర్భంలో




రెడ్ల సంక్షేమం కోసం గర్జించిన సూర్యాపేట సభ




**రెడ్ల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వ తీరును నిరసిస్తూ వాటి సాధన నిమిత్తమై అనుసరించాల్సిన విధి విధానాల రూపకల్పనలో భాగంగా వివిధ సందర్భాలలో నిర్వహించిన సదస్సులు**














# రెడ్డి భరోసా బస్సు యాత్ర

2017 లో నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ముట్టడిగాని అలాగే ట్యాంక్ బండ్ రెడ్డి మార్చ్ గాని ఇచ్చిన విజయంతో ప్రతి జిల్లాని తిరగాలని అక్కడ ఉన్న పేద రెడ్ల ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని వారికోసం మన రెడ్డి జాగృతి ఏమి చేస్తే వాళ్ళ బ్రతుకులు బాగుపడతాయో అనే ఆలోచన వారి మాటలలోనే తెలుసుకోవాలని అదే మన రెడ్డి జాగృతి జెండా ఎజెండా కావాలని రెడ్డి భరోసా బస్సు యాత్ర మొదలు పెట్టడం జరిగింది , ఈ యాత్ర రెడ్డి జాగృతి పోరాటంలో ఒక మైలురాయిగా నిలిచింది














సూర్యాపేటలో జరిగిన జన చైతన్య సభ - బైక్ ర్యాలీ







2018 ఈ సంవత్సరం రెడ్డి జాగృతికి ఒక ప్రత్యేకమైనటువంటి అనుభూతి ఉంది కారణం దేశ చరిత్రలోనే కనిగిరి ఎరుగని రీతిలో ఊరు వాడ పల్లె పట్టణం అనే తేడా లేకుండా వారు రావడమే కాకుండా వారి బంధువులలో వారి ఇంటి చుట్టుపక్కలలో వారి పట్టణంలో వారి గ్రామంలో తెలిసిన ప్రతి ఒక్క రెడ్డి బిడ్డని తమ వెంట తీసుకుని స్వచ్ఛందంగా లక్షలలో తరలి వచ్చినటువంటి సభ ఇది. ఇసుక వేస్తే రాలనంతటి జనంతో ఘోరెత్తిన నినాదాలతో ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టించిన సభ ఇది.అప్పటికే రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమిటీలు మండల కమిటీలతో విస్తరించినటువంటి రెడ్డి జాగృతి తో స్థానిక రెడ్డి సంఘాల వాళ్ళు అడుగులో అడుగు వేస్తూ రెడ్ల సంక్షేమం కోసం ఒక్కటైన శుభ సందర్భం ఇది. ఇప్పటివరకు దేశ చరిత్రలో ఒక కుల సంఘం ప్రభుత్వాలు విస్మరిస్తున్న సంక్షేమాన్ని డిమాండ్ చేస్తూ పెట్టిన సభకు దాదాపు ఐదున్నర లక్షల మంది హాజరు కావడం ఇంత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా హాజరవ్వడం ఇది ఒక మైలురాయి గా నిలిచిపోయింది.

# రెడ్ల సమరభేరి మ్రోగింది దద్దరిల్లేలా

















# ఈడబ్ల్యూఎస్ విజయం - కృతజ్ఞతా సభ

అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ సాధించడం కోసం అహర్నిశలు కష్టపడినటువంటి రెడ్డి జాగృతి యొక్క కల నెరవేరిన సందర్భం అది. అప్పటి కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించడం కోసం నిర్ణయం తీసుకోవడంలో మన తెలంగాణ ముద్దుబిడ్డ తన ఇంటి పేరును ఈబీసీగా మార్చుకున్న ఈబీసీ రవీందర్ రెడ్డి గారి సమాలోచనలతో తెలుగు రాష్ట్రాలలో ప్రయాణం చేసినటువంటి ఓకే ఒక్క సంఘంరెడ్డి జాగృతి మాత్రమే ఉంది. అందుకే రెడ్డి జాగృతిని ఉద్యమ సంస్థగా మేము పదేపదే చెప్పుకునేది..

సాయం చేసే గుణం మాత్రమే ఉన్నటువంటి మన రెడ్లు మనకి అప్పటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా ఒక కృతజ్ఞత భావంతో ప్రభుత్వం సహాయం చేసే గుణం ఉన్నటువంటి రెడ్లు ఎవరైనా మనకు సహాయం చేస్తే అట్టే ఊరుకుంటామా ! వారి పట్ల మన కృతజ్ఞతలు ఏ విధంగా చూపించాలి అని పరితపిస్తాము కదా అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కి కృతజ్ఞతా సభ నిర్వహించాలని రెడ్డి జాగృతి కార్యవర్గం జిల్లా నాయకులతో చర్చించి అప్పటి ప్రధానికి కృతజ్ఞతా సభ హైదరాబాదులోని శంషాబాద్ ఉన్న మల్లిక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో దాదాపు 2000 పైచిలుకుగా వచ్చిన ఆహ్వానితులకు భోజన వసతులు కల్పిస్తూ సభ నిర్వహించడం జరిగింది.




సబ్ కా సాత్ - సబ్ కా వికాస్
అగ్రవర్ణం పేరుతో 70 సంవత్సరాలుగా ప్రభుత్వ పథకాలకు,
విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరమై, నష్టపోతున్న
అగ్రవర్ణ పేదలకు చేయుతను అందించే దిశగా 10%
ఈబీసి రిజర్వేషన్ కల్పించిన ప్రధాని మోదీ గారికి కృతజ్ఞత తెలపుతూ..
శ్రీ నరేంద్ర మోది గారికి
కృతజ్ఞత సభ
సభస్థలి : పరేడ్ గ్రౌండ్,
సికింద్రాబాద్
తేది : 24 ఫిబ్రవరి, 2019,
సాయంత్రం 3 గం॥ల నుండి
రెడ్డి జాగృతి
బుట్టెంగారి మాధవరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు
9533099999, 9390906777
ప్రతీ ఒక్కరూ ఈ భారీ సభకు తరలి వచ్చి మన కృతజ్ఞతలు తెలియజేద్దాం











2019 లో కర్ణాటకలోని  బసవ కళ్యాణం లో గున్ రెడ్డి గారు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన  కార్యక్రమానికి రెడ్డి జాగృతికి కూడా పిలుపు ఉన్నది. ఆ సందర్భంలో నీరుడు దయాకర్ రెడ్డి గారు, వినీత్ రెడ్డి గారు ,పి. శ్రీనివాస్ రెడ్డి గారు,  చిలుముల మాధవ్ రెడ్డి గారు హాజరు అవడం జరిగింది, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాలి జనార్దన్ రెడ్డి గారు హాజరవడం జరిగింది.





2020 కరోనా టైం లో కూడా రెడ్డి జాగృతి జూమ్ మీటింగ్స్ నిర్వహిస్తూ ఎలా ముందుకెళ్లాలి అని అందరి ఆలోచనలు అభిప్రాయాలు  తీసుకోవాలి అని ప్రతినిత్యం అందరికీ అందుబాటులో ఉన్నది




# ఓసీ సంఘాల మీటింగ్, వరంగల్

కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన తర్వాత అప్పటి మన తెలంగాణ ప్రభుత్వం వాటి అమలు నోచుకోనీయకుండా తాత్సర్యం చేస్తూ మన బిడ్డల అవకాశాలను కోల్పోయేలాగా చేస్తున్న సందర్భంలో అప్పటి తెలంగాణ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తూ అన్ని ఓసి సంఘాలను ఏకం చేసి కార్యాచరణ చేపట్టాలని వరంగల్ లో నిర్వహించిన సభకు ఆహ్వానించిన సందర్భంగా జరిగిన ఇష్టాగోష్టి చర్చ కార్యక్రమం లో రెడ్డి జాగృతి తరఫున బుట్టం గారి మాధవరెడ్డి,  నీరుడు దయాకర్ రెడ్డి , ఏ. తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.







కరోనా అనంతరం రెడ్డి జాగృతి పోరాటాన్ని కొనసాగించే క్రమంలో నాగోల్ స్వాగత్ గ్రాండ్ లో కలిసిన సందర్భంగా



## ఈడబ్ల్యూఎస్ కోటాను తగ్గిస్తే ఊరుకోం

పంజాగుట్ట: కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారమే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని అలా కాకుండా జనాభాను తక్కువ చూపించి తక్కువ రిజర్వేషన్లు అమలు చేస్తామంటే సహించేది లేదని రెడ్డి జాగృతి ప్రతినిధులు హెచ్చరించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రెడ్డి జాగృతి ప్రతినిధులు బుట్టింగారి మాధవరెడ్డి, అనంత రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని భావించడం సంతోషకరమన్నారు. తెలంగాణలో గతంలో నిర్వహించిన సకలజనుల సర్వేలో ఓసీలు కేవలం 4 నుంచి 5 శాతం మాత్రమే ఉన్నారనే సాకుతో 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. మరోసారి సర్వే నిర్వహించి ప్రస్తుత జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను



అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్.సుధీర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కొత్త విద్యారెడ్డి, దీపిక రెడ్డి, పద్మారెడ్డి, భూపాల్ రెడ్డి, వంగా వెంకట్ రెడ్డి, రవిచెందర్ రెడ్డి, దేవి రెడ్డి, వెంకటరమణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలి

నల్లగొండ టౌన్ : రాష్ట్రంలో 10శాతం ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్ వీకర్ సెక్షన్) రిజర్వేషన్లను అమలుచేయాలని రెడ్డి జాగృతి అధ్యక్షుడు బి మాధవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం త్వరలో విడుదల చేయబోయే ఉద్యోగ నోటిఫికేషన్లకు ముందే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలుచేయాలన్నారు. తిరుమల్‌రెడ్డి, నీరు దయాకర్‌రెడ్డి, అలుగుబెల్లి రాంరెడ్డి, సైదిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

2021లో ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలి అని అప్పటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనల్గొండ పట్టణంలో పెట్టిన పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న మన రెడ్డి జాగృతి వ్యవస్థాపక సభ్యులు నీరుడు దయాకర్ రెడ్డి గారు





2021 లో రెడ్డి కార్పొరేషన్ , రెడ్ల సంక్షేమం కోసం చేపట్టాల్సిన విషయంలో మాట్లాడడం కోసం రెడ్డి జాగృతి టీం మీ సమయం కావాలని కోరుతుంది అని అప్పటి పీసీసీ ప్రెసిడెంట్ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కోరుతున్న రెడ్డి జాగృతి వ్యవస్థాపక సభ్యులు నీరుడు దయాకర్ రెడ్డి గారు మాట్లాడుతున్న సందర్భంలో...



బుట్టమ్ గారి మాధవ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ లీడర్ మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ జైపాల్ రెడ్డి గారితో రాష్ట్రములో ఉన్న అప్పటి రెడ్డిలకు విద్య ఉద్యోగ పరంగా ఎదురు అవుతున్న సమస్యలను వివరిస్తూ వాటి కొరకు అప్పటి ప్రభుత్వం పైన ఎలా ఒత్తిడి తేవాలి అలాగే ఎలా వ్యవరించాలి అని సలహాసూచనలు తీసుకుంటున్నప్పుడు.



స్వర్గీయ శ్రీ సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి రోజున రెడ్డి జాగృతి తరుపున స్మృతి స్థల్ లో నివాళులు అర్పించినప్పుడు అలాగే అక్కడే ఉన్న కాంగ్రెస్ సీనియర్ లీడర్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత CWC ప్రత్యేక ఆహ్వానీతులు శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గారితో మాట్లాడుతూ అప్పుడు అసెంబ్లీలో కళ్యాణి లక్ష్మి పేద రెడ్లకు OCలకు వర్తింప చేయాలి అని కోరినట్టే ఇప్పుడు EWS గురుంచి మా తరుపున అప్పటి ప్రభుత్వంని అడగాలని కోరడం జరిగింది వారు కూడా కొన్ని సూచనలు చేస్తూ పాజిటివ్ గా స్పందించారు.

రెడ్డి జాగృతి మొదటిసారిగా రెడ్డి జాగృతి మ్యాగజిన్ ప్రారంభించింది ఆ పత్రిక విడుదల స్వర్గీయ శ్రీ రావి నారాయణరెడ్డి గారి హాల్లో వారి జయంతి రోజు విడుదల చేయడం జరిగింది.







2021 లో రెడ్డి జాగృతి నిరంతరం సంక్షేమ హక్కుల కోసం ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ ఎన్నోసార్లు సదస్సులు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా కొన్ని సదస్సులు..









భువనగిరి పట్టణం జాతీయ రహదారి చెరువు కట్ట వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులు అయినా కీర్తిశేషులు శ్రీ రావి నారాయణరెడ్డి గారు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని వారి యొక్క విగ్రహం స్థాపించుటకు గురించి రెడ్డి జాగృతి తరపున వినతి పత్రం అందిస్తున్న సందర్భంలో



రెడ్డి జాగృతి
The Power of Reddys
Reg.No :184/2020
Office : 2-1-267/2, Opp:Bhoopathi High School, Mamatha Nagar Colony, Nagole, Hyderabad.,
Buttemgari Madhava Reddy
(Founder President)
Contact : 95330 99999, 92909 06777

Date :

శ్రీయుత గౌరవనీయులైన పైళ్ల శేఖర్‌రెడ్డి, శాసనసభ్యులు, భువనగిరి నియోజకవర్గం గారి దివ్య సముఖమునకు

ఆర్యా!

విషయము : భువనగిరి పట్టణము - జాతీయ రహదారి - చెరువుకట్ట వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యుడు అయిన **రావి నారాయణరెడ్డి** గారు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని వారి యొక్క విగ్రహమును స్థాపించుట గురించి.

---

పై విషయమును పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యుడు అయిన రావి నారాయణరెడ్డి గారు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని, మరియు భారత పార్లమెంటు సభ్యులలో అత్యధిక ఓట్ల మెజారిటీ, నెహ్రూ కన్నా అత్యధిక మెజారిటీతో గెలిచినందున రావి నారాయణరెడ్డి గారిచే **"పార్లమెంటు భవనాన్ని ప్రారంభోత్సవము"** చేసిన మన భువనగిరి మండలం, బొల్లేపల్లి గ్రామానికి చెందిన రావి నారాయణరెడ్డిగారి యొక్క విగ్రహమును భువనగిరి పట్టణములో జాతీయ రహదారి, చెరువుకట్ట వద్ద ఏర్పాటు చేయవలసినదిగా మా యొక్క రెడ్డి జాగృతి సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించనైనది.

కావున భువనగిరి మండలం & పట్టణ ప్రజలు రావినారాయణరెడ్డి గారు చేసిన సేవలను చిరకాలంగా స్మరించుకునేందుకుగాను వారి యొక్క విగ్రహమును పట్టణములో ఏర్పాటు చేయించుటకుగాను తగు చర్యలు తీసుకొనగలరని మా సంఘము తరపున తమరితో మనవి చేయుచున్నాము.

ఇట్లు
తమ విధేయులు

బుట్టెంగారి మాధవరెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు

దీని ప్రతి :
గౌ॥ శ్రీ మున్సిపల్ చైర్మన్,
పురపాలక సంఘం, భువనగిరి గారికి

పక్కీర్ కొండల్‌రెడ్డి
యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు
సెల్: 9701889999

చింతల శ్రీనివాస్‌రెడ్డి
యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు
సెల్: 9866735061

బూర్గు లక్ష్మారెడ్డి
భువనగిరి మండల అధ్యక్షులు
సెల్: 9848218111

Website : reddyjagruthi.org.in
Email : reddyjagruthi9@gmail.com



రెడ్డి జాగృతి
The Power of Reddys
Office : 2-1-267/2, Opp:Bhoopathi High School, Mamatha Nagar Colony, Nagole, Hyderabad.,
Founder president : Buttemgari Madhava Reddy.,
Contact : 95330 99999, 92909 06777

**బహిరంగ లేఖ**

తేది: 14.08.2021
హైదరాబాద్.

TO

గౌరవ తెలంగాణ ముఖ్య మంత్రివర్యులు,
శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ గారు, తెలంగాణ రాష్ట్రం.

విషయం:- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (TSPSC) గ్రూప్-1 పోస్ట్ అయిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (DSP) – అభ్యర్థుల ఎత్తుల తగ్గింపు గూర్చి.

సూచన:- 1. ప్రభుత్వ మెమో నెంబరు 642(P)/Ser.I/A2/2019, తేది: 23.02.2019.
2. ప్రభుత్వ మెమో నెంబరు 642(P)/Legal/A1/2021, , తేది: 06.01.2021.
3. హోంమంత్రి గారికి సమర్పించిన లెటర్, తేది: 12.02.2019.

*****

సర్! మేము తెలంగాణ గ్రూప్-1 పరీక్షకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులం. గ్రూప్-1 డి.ఎస్.పి. కేడర్ పోస్ట్ కి సంబంధించిన అభ్యర్థుల ఎత్తు ఇతర రాష్ట్రాలైన(**దాదాపు 20 రాష్ట్రాలు**) కర్ణాటక, తమిళనాడు, కేరళ, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్, ఒడిస్సా, జమ్మూ కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు(అస్సాం, అరుణాచల ప్రదేశ్, సిక్కిం, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర, మణిపూర్, మేఘాలయ)మరియు యు.పి.ఎస్.సి.(UPSC) నిర్వహించే సి.ఏ.పి.ఎఫ్.(CAPF)-అసిస్టెంట్ కామండేంట్(DSP కేడర్) & ఇండియన్ పోలీస్ సర్వీస్(IPS) సర్వీసులకు సమానంగా సవరించమని గతంలో గౌరవ హోంమంత్రి గారిని, గౌరవ చీఫ్ సెక్రటరీ గారిని మరియు గౌరవ హోం శాఖ సెక్రటరీగారిని, గౌరవ DGP గారిని, గౌరవ Addl DGP(L&O) గారిని, గౌరవ Addl DGP(Personnel) గారిని కలిసి మనవి చేసుకున్నాము.

ఈ అంశానికి సంబంధించిన విషయం తెలంగాణ సచివాలయం నుండి మెమో నెంబర్ 642(P)/Ser.I/A2/2019, తేది: 23.02.2019 మరియు మెమో నెంబర్ 642(P)/ Legal/A1/2021, తేది: 06.01.2021.ద్వారా డి.జి.పి. గారి ఆఫీస్ కి పంపించడం జరిగింది. ప్రస్తుతం ఈ ఫైల్ DGP గారి ఆఫీసులోనే ఉంది. ఈ ఫైల్ పై DGP గారు సూచనలను సచివాలయం కి పంపిదాల్సి ఉంది.

అయితే, ఇప్పటికే తెలిసిన సమాచారం ప్రకారం పోలీస్ శాఖ లో డి.ఎస్.పి.(సివిల్) కేటగిరీ-2కి సంబంధించిన '88' పోస్టులు మరియు డి.ఎస్.పి.(జైల్స్) ఖాళీలను ప్రత్యేక నియామకం ద్వారా పూరించుటకు గుర్తించారు.

మరియు ఈ పోస్టుకి ఎత్తులను తగ్గించడం ద్వారా రాష్ట్ర ఖజానాపై ఒక్క రూపాయి ఆర్థిక భారం పడకపోవడంతో పాటు, ఈ అడుగు తెలంగాణ చేపట్టిన పోలీసు సంస్కరణలలో భాగంగాను ఉండి కొన్ని వేల అభ్యర్థులకు న్యాయం జరుగనుంది.

కావున, తెలంగాణ పోలీస్ సర్వీస్(సివిల్) రూల్స్ (G.O.Ms.No. 137, Home(Police-E)) ని సవరించి భవిష్యత్తులో ప్రత్యేక నియామకాల ద్వారా పూరించే గ్రూప్-1 డి.ఎస్.పి. కేడర్ పోస్టులకు అభ్యర్థుల ఎత్తులను IPS పోస్ట్ కి సమానంగా పురుషులకు 167.6CM నుంచి 165CM లకు మరియు స్త్రీలకు 152.5CM నుంచి 150CM లకు సవరించుటకు మరియు గౌరవ DGP గారి ఆఫీస్ లో ఉన్న ఫైల్ పై త్వరగా నిర్ణయం తీసుకొని అభ్యర్థులకు న్యాయం చేయగలరని అభ్యర్థిస్తున్నాము.

ఇట్లు
గ్రూప్-1 DSP అభ్యర్థులు

Website : reddyjagruthi.org.in
Email : reddyjagruthi9@gmail.com




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ వన్ పోస్ట్ అయిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అభ్యర్థుల ఎత్తు తగ్గింపు గురించి రెడ్డి జాగృతి హైట్ తగ్గించాలన్న విషయంలో ఒక వినతి పత్రం అప్పటి తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి ఇవ్వడం జరిగింది.

# మేము సైతం రెడ్డి జాతి సంక్షేమం కోసం అడుగులేస్తాము

“ పెద్దరికమే కాదు పెదరికం కూడా రానురాను ఎక్కువ శాతం ఉంటున్నటు వంటి రెడ్డి కులానికి ఏధైనా చేయాలి అని అలాంటి బలమైన ఆలోచనకి అంకురార్పణ రెడ్డి జాగృతి. ఆచరణ పెట్టడంలో ముఖ్యలలో ముందుగా నేను ఉన్నాను అంటూ అటు సమయాన్ని, ఇటు ఆర్థికంగా తోడ్పాటును అందిస్తూ తన చుట్టూ ఉన్న వాళ్ళు బాగుంటే తాను బాగుంటాను అని బలంగా నమ్ముతూ, నిస్వార్థ వ్యక్తిత్వం కలిగి మొదట తన జాతికి సహాయం చేస్తూ మిగతా అందరికి వీలున్నతవరకు సహాయం చేయాలన్న గొప్ప మనస్తత్వం కలిగిన వ్యక్తి దయాకర్ రెడ్డి గారు. ”



- నీరుడు దయాకర్ రెడ్డి , రెడ్డి జాగృతి వ్యవస్థాపక సభ్యులు

**9494549806**

---




**ఎడ్ల ఉప్పల్ రెడ్డి**
రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు
9640663366



**మేక సోమి రెడ్డి**
రెడ్డి జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్
8008935749



**పోరెడ్డి కవితా రెడ్డి**
రెడ్డి జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షులు
9010998747

# రెడ్డి కార్పొరేషన్ ఎందుకు కావాలి?

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయమే ఆధారంగా జీవించే రెడ్డి కులస్తులు ఎక్కువ కానీ దేశానికి అన్నం పెట్టే మనకు ఇతర కులస్తుల మాదిరిగా ఎటువంటి వ్యవసాయ సబ్సిడీలు అందవు వ్యవసాయ అనుకూల పరిస్థితులు లేకపోవడంతో సాగు గిట్టుబాటు కాకపోవడంతో ఈ కుటుంబాలు దారిద్ర్యరేఖ దిగువకు జారిపోతున్నారు.




రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుంటే ఈ కార్పొరేషన్ సహాయంతో ఉన్న కొద్ది భూమిలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన పౌల్ట్రీ ఫిషరీస్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ తదితర రంగాలను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లోనే సంపద ఉద్యోగాలు సృష్టించుకోవచ్చు ఇక ఇంజనీరింగ్ ఫార్మా ఐటీ తదితర ఉన్నత విద్యను అభ్యసించిన యువతను ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు అని ఆలోచన ధోరణి నుండి మళ్లించి వాటిపై ఆధారపడకుండా తమ నైపుణ్య రంగాలలో చిన్న తరహా, కుటీర తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ప్రపంచానికి అవసరమైన ఉత్పత్తులు తయారుచేసి అందించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించవచ్చు

దీంతో రాష్ట్ర యువత ఆలోచన ధోరణిలో పెను మార్పులు సంభవించి ఉద్యోగాల కోసం ఇతరులపై ఆధారపడే ఆలోచన నుండి పరిశోధన సంపద ఉద్యోగాలు సృష్టించడం అనే కొత్త ఆలోచన విధానం లోకి దేశ యువతను తీసుకువెళ్లి వీరి అభివృద్ధితోపాటు రాష్ట్ర దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది.

## హలో రెడ్డి చలో ఇందిరా పార్క్ రెడ్ల నిరసన దీక్ష

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చ్ 29వ తేదీ నిర్వహించే నిరసన దీక్షలో పార్టీలు ప్రాంతాలకు అతీతంగా రెడ్డి బిడ్డగా ప్రశ్నించు గొంతెత్తి నిరసించు అంటూ 5000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ సాధించు అనే నినాదంతో రెడ్ల నిరసన దీక్ష ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష చేయడం జరిగింది.








ఈ నిరసన దీక్షకి రాష్ట్రంలోని అన్ని రెడ్డి సంఘాలు అలాగే రాష్ట్ర జేపసీ తరపునుంచి అప్పంగారి రామ్ రెడ్డి గారు మిగతా ఇతర పెద్దలు అందరూ సభకి వచ్చి వారి వారి నిరసన తెలియజేస్తూ మద్దతు పలికడం జరిగింది












2022 లో రెడ్డి జాగృతి ఎప్పుడు ఎల్లవేళలా యువతకి అండగా నిలవాలన్న ఆలోచనతో ఎప్పుడూ మొదటి స్థానంలోనే ఉంటుంది ప్రభుత్వ ఉద్యోగాలలో అంటే ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలలో 10% రిజర్వేషన్ సంపూర్ణగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రెడ్డి జాగృతి  ఆధ్వర్యంలో మరొకసారి  నిరసన దీక్ష చేపట్టడం పట్టడం జరిగింది.






రెడ్డి జాగృతి మొదటినుంచి ఒక ఉద్యమ సంస్థగా పనిచేస్తూ ఉన్న ప్రతి ఒక్క ఒక దృశ్యమాలిక రూపంలో ఆర్బిఎన్  ఆర్గనైజేషన్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఒక స్టాల్ తీసుకుని ప్రతి సందర్భంలో పడ్డ కష్టాన్ని దృశ్య రూపంలో చూపించడానికి ఏర్పాటు చేసిన స్టాల్ లో దిగిన చిత్రం మీ ముందు...










ఆర్బిఎన్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రతి దృశ్యం మాలికను చూస్తూ ఎంతో ఆనందానికి లోనై మాకు ఒక స్ఫూర్తిదాయక మాటలను చెప్పిన జి రాఘవ రెడ్డి గారు,, పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు,  కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారు, తీగల కృష్ణా రెడ్డి గారు  అలాగే మిమిక్రీ ఆర్టిస్ట్ సినీ యాక్టర్ శివారెడ్డి గారు మాకు ఎంతో సంతోషంతో అభినందనలు తెలియజేస్తున్న సందర్భంలో అలాగే మీరు ఎప్పుడు కార్యక్రమం చేసిన నన్ను పిలవడం మర్చిపోవద్దు అని చెప్పడం జరిగింది.

# రెడ్డి జాగృతి పాదయాత్ర

రెడ్డి జాగృతి నిరంతరం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అందులో కొన్ని విజయాలు సాధిస్తున్నప్పటికీ కానీ ఇంకా ఏదో ఎక్కడో చిన్న అసంతృప్తి కారణం 2018లో అప్పటి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి ఎలక్షన్స్ లో గెలిచిన తర్వాత మొదటి ప్రెస్మీట్లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాము చెప్పడం జరిగింది కానీ రోజులు గడుస్తున్నాయి ఇచ్చిన మాట వాస్తవ రూపం దాల్చడం లేదు కావున ఆలోచనలకి మళ్లీ పదును పెట్టింది అలా ఆలోచిస్తున్న క్రమంలోనే జిల్లా ముఖ్య నాయకులతో చర్చించి ఒక రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయం తీసుకుంది అదే రెడ్డి జాగృతి పాదయాత్ర.










Break it 2 pages

## రెడ్డి జాగృతి పాదయాత్ర పోస్టర్ను వివిధ జిల్లాలలో ఆవిష్కరించడం జరిగింది






## మేడ్చల్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాలో పోస్టర్ ఆవిష్కరణ









## రెడ్డి జాగృతి పాదయాత్ర సమయంలో రెడ్డి వీర మహిళా మణులను పాదయాత్రలో పాల్గొనవలసిందిగా బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న దృశ్యం



# జనగామలో రెడ్ల సభ

అనివార్య కారణాలవల్ల అలాగే అప్పటి పరిస్థితులలో పోలీస్ పర్మిషన్ జాతీయ రహదారుల పైన ఇవ్వడం కుదరదు అనే కారణంతో పాదయాత్ర సజావుగా సాగడానికి అనుమతి దొరకకపోవడంతో మా కార్యక్రమానికి కొంత అవరోధం ఏర్పడింది కానీ పాదయాత్ర ముగింపు సభ జనగామలో చేద్దామనుకున్నా నిర్ణయాన్ని కొనసాగించడం జరిగింది 2022 మార్చి ఆరో తారీకు రోజు జనగామ పట్టణం నడి సెంటర్ నుండి పాదయాత్రగా బయలుదేరి దాదాపు రెండు కిలోమీటర్లు నడిచి సభ ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాల్ కి చేరుకొని సభ నిర్వహించడం జరిగింది.


















# రెడ్ల సింహ గర్జన సభ





2018 తర్వాత మరొక్కసారి భారీ బహిరంగ సభకు రెడ్డి జాగృతి ఆలోచన చేయటం వెంటనే రాష్ట్రంలోని ఇతర రెడ్డి సంఘాలు మద్దతు తెలపడం తో అన్ని సంఘాలు రెడ్డి జేఏసీగా ఏర్పడి అందరి ఆమోదయోగ్యంతో రెడ్ల "సింహగర్జన" అనే నామకరణంతో సభకు ఏర్పాట్లు చేయడం వెను వెంటనే ఈ సభను 29 మే 2022 రోజున నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి భారీ ఎత్తున రెడ్డి బంధు మిత్రులందరు వచ్చి విజయవంతం చేయడం అయినది.



రెడ్ల సింహ గర్జన సభ కోసం భూమి పూజ అలాగే పోస్ట్ ఆవిష్కరణ చేయడం జరిగింది.







# రెడ్ల సింహ గర్జన సభ




రెడ్ల సింహ గర్జన సభ జరిగే రోజు రానే వచ్చింది 29 2022 సాయంత్రం నాలుగు గంటలకు సభ ప్రారంభమైనది ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వారి వారి వాహనాలలో ఘట్కేసర్ టోల్ ప్లాజా దగ్గరికి చేరుకోవడం పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవడం కూడా జరిగింది.

అంతటి ట్రాఫిక్ లో కూడా వారి వారి వాహనాలను ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నింపడమే కాకుండా కొందరికి పార్కింగ్ చేసే అవకాశం లేనందున దూరంగా తమ వాహనాలను పార్క్ చేసి నడుచుకుంటూ ఐదు గంటల వరకు సభాస్థలిలో ఏర్పాటుచేసిన కుర్చీలలో మొదటగా వచ్చిన వారందరూ కూర్చోడం జరిగింది

పెద్ద ఎత్తున వచ్చిన రెడ్డి బంధువులందరూ నిల్చుని కూడా సభ ప్రారంభోత్సవానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు సభ ప్రారంభమైనది వచ్చిన వక్తలు అందరూ మాట్లాడుతున్నారు సభకి వచ్చిన విశిష్ట అతిథులు కూడా వారి వారి ఆలోచనలు సభకు వివరిస్తూ అప్పటి ప్రతిపక్షంఅలాగే పాలక పక్షం లీడర్లు మరియు మంత్రులు అప్పటి ప్రభుత్వానికి రెడ్డి కార్పొరేషన్ వెంటనే అమలు అయ్యే విధంగా ఒత్తిడి తీసుకొస్తామని సభాముఖంగా హామీ ఇవ్వడం జరిగింది.




అశ్రునివాళి




అశ్రునివాళి


రెడ్డి జె.ఎ.సి ఆధ్వర్యంలో

# రెడ్ల ఆత్మీయ సభలు




రెడ్డి కార్పొరేషన్ డిమాండ్ నిమిత్తం 2023 ఎన్నికల ముందు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తూ 30 రోజుల వ్యవధిలో గజ్వేల్,నల్గొండ,రంగారెడ్డి, మహబూబ్ నగర్, వికారాబాద్,ఆదిలాబాద్, ఖమ్మం, సంగారెడ్డి, కరీంనగర్ కొంపల్లి, కామారెడ్డి,తొర్రూర్ లాంటి 12 ప్రాంతాలలో రెడ్ల ఆత్మీయ సభలు నిర్వహించడం జరిగింది..







హైదరాబాదులోని సోమాజీగూడ ప్రెస్ క్లబ్లో 12 మహాసభలు చేయాలని తలపెట్టిన కార్యక్రమానికి రెడ్ల ఆత్మీయ సభలు అని పేరు పెట్టి దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

రెడ్ల ఆత్మీయ సభ పోస్టర్లను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడ ఉన్న జిల్లా మండల గ్రామస్థాయి కమిటీ మెంబర్లు పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది మీకోసం కొన్ని చిత్రాలు.















హలో రెడ్డి.. చలో గజ్వేల్.



## మొదటి రెడ్ల ఆత్మీయ సభ గజ్వేల్ లో నిర్వహించడం జరిగింది అప్పటి దృశ్యాలు






















చలో గజ్వేల్.
రెడ్డి జాగృతి

# శ్రీ నల్లు ఇంద్రసేనా రెడ్డి అభినందనలు

తెలంగాణ రెడ్డి ముద్దుబిడ్డ నల్లగొండ జిల్లా వాస్తవ్యులు శ్రీ నల్లు ఇంద్రసేనారెడ్డి గారు త్రిపుర గవర్నర్ గా నియమితులైన సందర్భంగా మొదటిసారి హైదరాబాద్ కి గవర్నర్ హెూదాలో రావడం జరిగింది అట్టి సందర్భంగా రెడ్డి జాగృతి తరపున నీరుడు దయాకర్ రెడ్డి గారు వారికి శాలువా కప్పి హృదయపూర్వక అభినందనలు తెలపడం జరిగింది.






# గజ్వేల్, సిద్దిపేట్‌లలో రెడ్ల నిరసన సభలు

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలో పార్టీలు ప్రాంతాలకు అతీతంగా రెడ్డి బిడ్డగా ప్రశ్నించు గొంతెత్తి నిరసించు అంటూ 5000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ సాధించు అనే నినాదంతో ఒక్కరోజు నిరసన దీక్ష కార్యక్రమాలను చేపట్టాలని రెడ్డి జాగృతి నిర్ణయం తీసుకోగా దానికి ఇతర సంఘాలు రెడ్డి జేఏసీ మద్దతు పలికాయి అప్పుడు జరిగిన కొన్ని సంఘటనలు చిత్ర రూపంలో...





కావాలి కావాలి
రెడ్డి కార్పొరేషన్
కావాలి
రెడ్డి కార్పొరేషన్
వెంటనే ఏర్పాటు చేయాలి




POLICE SUB CONTROL
నిరసన దీక్ష
రెడ్డి కార్పొరేషన్






Shot on OnePlus




కావాలి కావాలి
రెడ్డి కార్పొరేషన్
కావాలి కావాలి
రెడ్డి కార్పొరేషన్
కావాలి కావాలి


Shot on OnePlus






POLICE SUB CONTROL BOOTH
Shot on OnePlus





# నిరుత్సాహం, ఆక్రోశంలో రెడ్డి భాంధవులు







# ఉత్కంఠభరితమైన కామారెడ్డి నియోజకవర్గం 2023






బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏదైతే ఉందో రెడ్డి కార్పొరేషన్ ఇవ్వకుండా మీనమేషాలు ప్రదర్శించడంతో ఈసారి ఎలాగైనా అప్పటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎంతో ప్రతిష్టాత్మక మైన కామారెడ్డి అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో అక్కడ రెడ్ల ఆర్థిక రాజకీయ ఆలోచన అదేవిధంగా రెడ్ల ఆకాంక్ష అయినటువంటి రెడ్డి కార్పొరేషన్ ఎలాగైనా సాధించుకోవాలన్న కృత నిశ్చయంతో అందరి అభిప్రాయాలు తెలుసుకోవడం కొరకై రెడ్డి జాగృతి ఒక సభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభకు దాదాపుగా మూడు నుంచి నాలుగు వందల మంది హాజరవ్వడం జరిగింది ఆ సభలో ముఖ్యులు వచ్చిన రెడ్డి బంధువులు అందరూ వారి వారి అభిప్రాయాలు తెలపడం జరిగింది

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో ఒక ఫంక్షన్ హాల్లో రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకి రెడ్డి జాగృతికి అందిన ఆహ్వానం మేరకు హాజరవడం జరిగింది.





# ఆవేదన వెలిబుచ్చిన సంగారెడ్డి

రోజులు గడుస్తున్నాయి ఎన్ని విజ్ఞప్తులు ఎంతమందికి విన్నవించుకుంటున్న అప్పటి ప్రభుత్వం కనికరించకపోవడం కింది స్థాయి జిల్లాల నుండి రాష్ట్ర స్థాయి సంఘాల నాయకుల పైన ఒత్తిడి రావడం తీవ్ర ఆవేదన తో మళ్లోక సభ ఏర్పాటు చేద్దాము అంటే దానికి జేఏసీ కూడా సమ్మత చెప్పడంతో సంగారెడ్డి లో రెడ్ల ఆవేదన సభ నిర్వహించడం జరిగింది ఆరోజు జరిగిన దృశ్యాలు..












# హైదరాబాద్ నడిబొడ్డున రెడ్డమ్మల మహాసభ

హైదరాబాద్ లోని సాగర్ రోడ్డులోని పిండి పుల్లారెడ్డి గార్డెన్ లో రెడ్డమ్మల సమారోత్సవాలు అంటూ మన పిల్లల అభివృద్ధి కోసం, హక్కుల కోసం, అస్తిత్వం కోసం ఐక్యత కోసం అందరం ఒక్కటి అవుదాం అంటూ చుట్టూ పక్కల జిల్లాల నుండి ఎంతో ఆసక్తితో వచ్చి విజయవంతం చేయడం అయింది








# 2023 లో హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడి

2023 ఆగస్టు నెలలో మళ్లొకసారి సమాలోచనలు  చేసింది ఇతర సంఘాల నాయకులతో అదేవిధంగా రెడ్డి జెఎసి నాయకత్వంతో చర్చించగా మంత్రులందరికి మరొకసారి వినతి పత్రంతో  రెడ్డి కార్పొరేషన్ అమలు చేయాలని కోరుదాం అని నిర్ణయించి మంత్రుల క్వార్టర్స్ కి వెళ్లడం జరిగింది అందుబాటులో ఉన్న మంత్రులకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆ సందర్భంలో జిల్లాల నుంచి వచ్చిన సంఘ పెద్దలు కొద్దిపాటి నినాదాలు చేయడం జరిగింది ఆ సమయంలో అక్కడున్న ఒకరిద్దరు మంత్రులు మేము చూస్తాము మేము చెప్తాము  అని అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది కాని అక్కడికి వచ్చిన వివిధ జిల్లాల నాయకులు సంతృప్తి చెందకపోవడంతో అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపడం జరిగింది ఆ క్రమంలో ఉద్రిక్తత జరిగి అక్కడ ఉన్నవారందరినీ అరెస్టు చేసి సిటీలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లకి తరలించడం  సాయంత్రం వరకు అక్కడే ఉంచడం జరిగింది కొద్ది మంది ముఖ్య నాయకుల పై కేసులు కూడా చేయడం జరిగింది..













# రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవం




అక్టోబర్ ఆరో తేదీన శిల్పకళా వేదికలో జరిగే రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవానికి వారివారి స్వగృహంలో మరియు ఆఫీస్లలో కలిసిరెడ్డి జేపీసీ మరియు రెడ్డి జాగృతి బృందం ఆహ్వానించడం జరిగింది అలాగే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో మీ అందరి సహకారం మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకవెళ్లి  సత్వర ఏర్పాటు అయేలా మా మాటగా మీరు అందరూ  అడగాలని ఆహ్వానం ఇచ్చే క్రమంలో కోరడం  జరిగింది.










Galaxy S23 Ultra






Galaxy S23 Ultra




Galaxy S23 Ultra


Galaxy S23 Ultra



# కార్తీక వనభోజన మహోత్సవాలకు రెడ్డి జాగృతికి ప్రత్యేక ఆహ్వానం









# రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై రెడ్డి సంఘాల సమైఖ్యత కోసం

రాష్ట్రంలో రెడ్ల పై జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలకు మరియు రెడ్ల భవిష్యత్తు కార్యాచరణ గురించి తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి రెడ్డి సంఘాన్ని మరియు రెడ్ల అభ్యున్నతి కోరుకునే ప్రతి రెడ్డి బిడ్డకు రెడ్డి సంఘాలకు రెడ్డి బిడ్డకు, రెడ్డి జాగృతి ఆహ్వానం పలికింది.



# కుల గణన సర్వే చర్చకు రెడ్డి జాగృతి



05-11-2024 గాంధీయన్ నాలెడ్జి సెంటర్ బోయినపల్లి లో జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పార్లమెంట్ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి సమక్షంలో కుల సంఘాల నాయకులు, అగ్రవర్ణ, యువజన సంఘాల నాయకులు,ఆదివాసీ , లంబాడి, ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు పాల్గొని ఈ సర్వే లో ఇంకా ఇతరత్ర పొందుపరచాల్సిన అంశాలు , మార్పులు చేర్పుల పై సుధీర్ఘ చర్చ జరపటం జరిగింది ఇట్టి కార్యక్రమానికి రెడ్డి జాగృతి కి కూడా పిలుపు అందినది కావున ఈ కార్యక్రమానికి హాజరు అయ్యి పలుసూచనలు ఇవ్వడం జరిగింది.










# తీన్మార్ మల్లయ్య అనుచిత వ్యాఖ్యలతో గాంధీభవన్ ముట్టడి

రెడ్డి జాగృతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్లోని గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి గత కొన్ని రోజులుగా పదేపదే రెడ్ల పై బహిరంగ వేదికలపై అణుచిత వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లయ్య తీన్మార్ మల్లయ్య పై చర్యలు తీసుకోవడం కొరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా చింతపండు నవీన్ (తీన్మార్ మల్లయ్య)చేత యావత్ రెడ్డి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పించాలి లేదా అతనిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా,పట్టణ, మండల, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి రెడ్డి జాతి నుండి వ్యతిరేకత చవి చూడక తప్పదని రెడ్డి జాగృతి నాయకులు హెచ్చరించారు.రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మార్చి 11వ తేదీన హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ ముట్టడి కార్యక్రమం ప్రతి రెడ్డి బిడ్డ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు







# పేద రెడ్డి యువతకు ఈ పథకం వర్తింపజేయాలి

రాజీవ్ యువ వికాస్ పథకం కింద నిరుద్యోగ యువతకి స్వయం ఉపాధి వ్యాపార కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం దీనికి అరువ్వులు బీసీ, మైనారిటీ వర్గాలకి ఇస్తున్నారు ఇందులో వర్గాలకి ఇది వర్తించుడం లేదు అని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకవెల్లాలని 24-03-25 నాడు రెడ్డి జాగృతి ముఖ్యు లు వెళ్లడం జరిగింది

ఈ సందర్బంలో ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారిని సంప్రదించడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు అలాగే రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని వారి ఛాంబర్లో కలవడం వారికి క్షుణ్ణంగా వివరించడం వారు సమాధానం ఇస్తూ అసెంబ్లీ అయిపోగానే ఒక ఇస్తూ ఇంప్లిమెంట్ చేస్తాము

అలాగే స్కీం యొక్క డేట్ ని అవసరం అయితే పొడిగిస్తాము అని స్పష్టంమైన హామీ ఇచ్చారు అలాగే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి కూడ లెటర్ ఇచ్చి వివరించడం జరిగింది వారు కూడా అసెంబ్లీ లో మాట్లాడతాను అని చెప్పారు అలాగే సంబంధిత శాసనసభ్యులను కూడా కలవడం వారికి కూడా పరిస్థితిని వివరించడం చేసాము. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టమ్ గారి మాధవ్ రెడ్డి, రెడ్డి, జాగృతి వ్యవస్థాపక సభ్యుడు నీరుడు దయాకర్ రెడ్డి అలాగే మెండు శ్రీకాంత్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు







# రెడ్డి ఆత్మీయ మహెూత్సవ పోస్టర్ ఆవిష్కరణ

23-03-25 రోజున హైద్రాబాద్ అనొజీ గూడ లో జరిగినటువంటి రాష్ట ముఖ్యకార్యవర్గ సమావేశం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గత 9 సంవత్సరాలనుండి చేసిన పోరాటాలు సాధించిన విజయాలు నెమరు వెసుకుంటూ ఇక పైన చేయవల్సిన పనులు ఇంకా ఏ విధంగా పేద రెడ్లకు అండగా ఉందాము ఆచరించాల్సిన విధివిధానాలు చర్చించడం జరిగింది.



అలాగే అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవడం జరిగింది  మరియు ఇప్పటి వరకు రెడ్డి జాగృతి కోసం సంఘం కోసం కృషి చేసిన వారిని సన్మాన చేసుకొని వారి కష్టాన్ని నలుగురికి చెపుతు గుర్తింపును ఇవ్వడం కోసం అలాగే మిగతా సంఘాలని గౌరవిస్తూ అందులో ఉన్న ప్రముఖులను కూడా సన్మానం చేస్తూ అలాగే  మొదటి సారిగా తెలంగాణ రాష్టం సరిహద్దులు దాట్టుతు  మహారాష్ట, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కేరళ ఒరిస్సా అక్కడ రెడ్డిల కోసం కష్టపడుతున్న రెడ్డి సంగం నాయకులను సన్మానం చేసుకోవడం తద్వారా సౌత్ ఇండియా లో ఉన్న మన రెడ్లను కలుసుకునే ఒక గొప్ప అవకాశం కలుగుతుంది

అలాగే వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనభరిచిన వారిని గౌరవంగా సత్కరించుకునే అవకాశం తద్వారా మన ఇతర రెడ్లకు ఒక స్ఫూర్తిదాయకంగా  ఇన్స్పిరేషన్ గా ఉంటుంది అని ఆశిస్తూ  ఈ గొప్ప రెడ్డి ఆత్మీయ మహెూత్సవం  కార్యక్రమాన్ని అందరి ముక్కుల ఆమోదంతో  ఈరోజు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈరోజు అందరి సమక్షంలో రెడ్డి జాగృతి మహిళవిభాగం ఏర్పాటు చేయడం రాష్ట మహిళా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,  వర్కింగ్ ప్రెసిడెంట్,  మహిళా ప్రధాన కార్యదర్శి అలాగే మిగతా  కొన్ని పోస్టులలో నియమించుకోవడం  రెడ్డి జాగృతి ని రాష్ట స్థాయిలో పటిష్టం చేసుకుంటా  ఇలానే అందరికి అందుబాటు  లో ఉంటూ రెడ్డి జాగృతి ఎప్పుడు పేద రెడ్ల సధాసేవలో ఉంటుంది అని తెలియజేస్తున్నాము.



# ఆపదలో ఉంటే "దయా"ర్థ సోదర సాయం

ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి పేరు మణిపాల్ రెడ్డి తండ్రి పేరు వెంకటరెడ్డి తల్లి పేరు వజ్రమ్మ నల్గొండ నుండి సూర్యాపేట కు వెళ్తుండగా బైకుకకు ఏదో జంతువు అడ్డురావడం తో బైక్ స్కిడ్ అయ్యి అదుపు తప్పి సైన్ బోర్డు దిమ్మకి వెళ్లి బలంగా తల బాడీ తగలడం వల్ల బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అవ్వడం వలన కోమాలోకి వెళ్లడం జరిగింది , ఎడమ కాలు కూడా విరిగిపోయింది ఆర్థిక స్తోమత లేకపోవడం చిన్న హొటల్ నడుపుకుంటూ వచ్చిన కొద్దిపాటి డబ్బుతో ఇల్లు గడపడం జరుగుతుంది ఇలాంటి సమయంలో ఈ యాక్సిడెంట్ రావడం వారి పరిస్థితి తెలుసుకున్న నీరుడు దయాకర్ రెడ్డి( రెడ్డి జాగృతి వ్యవస్థాపక సభ్యులు ) వారికి 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మరియు వారి ఎకౌంట్ నెంబర్ కి నేరుగా దాతలు ఉంటే సహాయం చేయగలరని చెప్పి ఒక టూ త్రీ గ్రూప్స్ లో పెట్టి సహాయం చేయవలసిందిగా కోరినారు,




మరొకసారి మిర్యాలగూడ దగ్గరలో ఉన్న వేములపల్లె విలేజ్ లో ఐఐటి గౌహతి లో సీటు వచ్చిన ఒక అబ్బాయికి 5000/-రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ ఆ అబ్బాయికి నాలుగు సంవత్సరాలకు కావలసిన పన్నెండు లక్షల రూపాయలను సమకూర్చి నేరుగా అబ్బాయి ఎకౌంట్లో వేయించడం జరిగింది, అదేవిధంగా రెడ్డి హాస్టల్స్ లో కావలసిన వారికి వసతి కల్పించే విధంగా మాట్లాడడం ఫీజులో రాయితీ ఇప్పించడం దయాకర్ రెడ్డి గారు చేసేవారు.

అదేవిధంగా బేస్ బాల్ గేమ్ లో ఇండియా తరపున సెలెక్ట్ అయిన 18 మందిలో తెలంగాణ నుండి పోసానిపల్లి సౌమ్య రెడ్డి ఎంపిక అవ్వడం తద్వారా థాయిలాండ్లో ఆడవలసిన గేమ్ కి అక్కడికి వెళ్లడానికి కావలసిన ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్నప్పుడు ఆ విషయం నీరుడు దయాకర్ రెడ్డి గారి దృష్టికి వచ్చినప్పుడు మళ్ళీ వారు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారికి కావలసిన ఇంకొంత డబ్బును ఆ అమ్మాయి అకౌంట్లో నేరుగా ఎవరైనా దాతలు ఉంటే వేయగలరని కోరడమైనది, ఆ విధంగా తన దృష్టికి వచ్చిన ఆర్థిక సహాయం విషయంలో తన వంతు సహాయం చేస్తూ వారికి కావలసిన ఆర్థిక సహాయాన్ని సాధ్యమైనంత మేర సమకూర్చే విధంగా తోడ్పాటు అందిస్తున్నారు..

# స్వర్గీయ శ్రీ రావి నారాయణ రెడ్డి గారి విగ్రహం ఏర్పాటుకై



25-6-25 రోజున శ్రీ వేం నరేందర్ రెడ్డి గారిని (తెలంగాణ ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు) వారి నివాసంలో కలిసి స్వర్గీయ శ్రీ రావి నారాయణ రెడ్డి గారి విగ్రహం ని హైదరాబాద్లో ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేయవలసిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకవేళగలరని వారిని రెడ్డి జాగృతి తరుపున ఒక వినతిపత్రం ఇచ్చి కోరడమైనది.

# రెడ్డి కార్పోరేషన్, డైరెక్టర్ల విషయంలో....జానా రెడ్డి గారితో...





29-6-25 నాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు శ్రీ కుందురు జానా రెడ్డి గారి ఇంట్లో రెడ్డి కార్పొరేషన్ అలాగే డైరెక్టర్స్ నియామక విషయంలో రాష్ట్రంలోని ముఖ్య సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈ చర్చలో అందరూ వారి వారి అభిప్రాయాలూ చెప్పారు వారు కూడా ఎలా చేస్తే ఏమి చేస్తే బాగుంటది అని అందరి అభిప్రాయాలూ తీసుకొని నోట్ చేసుకున్నారు, రెడ్డి జాగృతి తరుపున వ్యవస్తాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవ్ రెడ్డి, రెడ్డి జాగృతి వ్యవస్తాపక సభ్యులు నీరుడు దయాకర్ రెడ్డి, రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి పాల్గొన్నారు..









రెడ్డి జాగృతి తరపున రెడ్డి కార్పొరేషన్ సిద్ధింపజేయాలని ఏకైక లక్ష్యంతో సందర్భాన్ని బట్టి అప్పటి పరిస్థితులు అవసరాలను బట్టి కేవలం ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలన్న ఉద్దేశంతో హుజూర్నగర్ గాని మునుగోడు కానీ దుబ్బాక, గజ్వేల్ లో గాని తర్వాత హుజురాబాద్ లో కానీ శ్రీ బుట్టెం గారి మాధవ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ చేయడం జరిగింది.















ప్రధాన వార్త పత్రికలో ఒకరోజు ప్రచురితమైన కార్టూన్ మెసేజ్

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు పాదయాత్ర



**భువనగిరి, జనవరి 30 (రోమింగ్ న్యూస్) :** 5000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 27 నుండి తలపెట్టిన పాదయాత్రని జయప్రదం చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భుట్టంగారి మాధవ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక దీప్తి కాన్ఫెరెన్సు హాలులో ఫిబ్రవరి 27 న ఉప్పల్ నుండి జనగామ వరకు నిర్వహించే పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అలాగే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిలలో పేదవారికి చేయూత నిచ్చే విధంగా పోరాటాల ద్వారా ని సాదించుకున్నామని అలాగే కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా పేదల అభ్యున్నతికి దోహదపడుతుంది అని అన్నారు. ఎం90 కిలోమీటర్ల మేర సాగి మార్చ్ 6 న ముగుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టం మధుసూదన్ రెడ్డి, మేక సోమిరెడ్డి, ఏనుగు సురేష్ రెడ్డి, మొగుళ్ల అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, గోలి వెంకట్ రెడ్డి, విద్యారెడ్డి, లక్ష్మి రెడ్డి, మనోహర్ రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, బోగిరంపేట కొండల్ రెడ్డి, భీమిడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27నుంచి పాదయాత్ర

**మహబూబాబాద్:** రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఐఎంఏ హాల్‌లో రెడ్డి జాగృతి పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27 నుంచి వచ్చేనెల ఆరో తేదీ వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

## కమ్మ, వెలమలకు...



## త్వరలో రెడ్డి కార్పొరేషన్

### ఐకాస నేతలకు మంత్రి కేటీఆర్ హామీ

**ఈనాడు, హైదరాబాద్:** రాష్ట్రంలో త్వరలోనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మంత్రి కేటీ రామారావు హామీ ఇచ్చారు. సంబంధిత ప్రతిపాదనను సీఎం కేసీఆర్ పరిశీలిస్తున్నారని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటారని భరోసా ఇచ్చారు. రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నేతలు ఎ.రాంరెడ్డి, గోపు జైపాల్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నరేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డిలు గురువారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పీయూసీ ఛైర్మన్ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డిల ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌ను శాసనసభలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. దీనిపై కేటీఆర్ సానుకూలంగా స్పందించి ఆ మేరకు హామీ ఇచ్చారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకొరకు....
## పాదయాత్రను జయప్రదం చేయండి



## 'రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'



గజ్వేల్‌లో నిర్వహించిన సభలో అభివాదం చేస్తున్న రెడ్డి జాగృతి నాయకులు

**గజ్వేల్, న్యూస్‌టుడే:** పేదల అభివృద్ధికి రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరెడ్డి, సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆదివారం గజ్వేల్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు అందజేసేలా ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలన్నారు. దళితబంధు మాదిరిగా పథకాలతోపాటు రెడ్డి గురుకులాలను ఏర్పాటు చేయాలన్నారు. జనాభా ప్రకారం అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రాజకీయంగా ఎదగనీయకుండా చేస్తున్న వారి కుట్రలను తిప్పికొడతామన్నారు. ఐకమత్యం చాటేందుకు వంద రోజుల్లో 12 సభలు నిర్వహిస్తామన్నారు. మొదటి సభతో గజ్వేల్ నుంచి శ్రీకారం చుట్టామన్నారు. అంతకు ముందు గజ్వేల్ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు నర్సింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వసంత రెడ్డి, రాకేశ్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, లావణ్య, ఆంక్షారెడ్డి, పుష్పలత, దీపికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్

పేద రెడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి, కొట్టం మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో గజ్వేల్‌లోని పీఎస్ఆర్ గార్డెన్‌లో రెడ్ల ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఐదువేల కోట్ల తో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డి విద్యార్థులకు విదేశాలలో చదువుకోవడానికి 20 లక్షల రూపాయల విదేశీ విద్యా పథకం ప్రవేశపెట్టాలని, దళిత బంధు పథకం లాగానే రెడ్లకు ప్రత్యేక పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలని, ఎస్సీ, బీసీ గురుకులాల మాదిరిగానే రెడ్డి గురుకులాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రైతులకు అన్నింటిలో సబ్సిడీ ఇస్తున్న విధంగానే రెడ్డి రైతులకు కూడా సబ్సిడీ ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ సీట్లలో ప్రాధాన్యత కల్పించాలని, రెడ్లను రాజకీయంగా ఎదగనివ్వని అడ్డుకుంటున్నారని దీనిని రెడ్లంతా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని రెడ్లందరిని ఏకం చేయడానికి 100 రోజులలో 12 రెడ్డి ఆత్మీయ సభలను నిర్వహించ తలపెట్టామని, గజ్వేల్ నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మాధవరెడ్డి మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి నాయకులు నరసింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వసంత రెడ్డి, రాకేష్ రెడ్డి, సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మమతారెడ్డి, లావణ్య, సంధ్య, ఆంక్ష రెడ్డి, పుష్పలత, దీపికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్,మే27,(న్యూస్10): రెద్యాల ... శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రెద్యాల,

కన్వీనర్ సరసాని సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మే 29న జరిగే రెడ్డి సింహ గర్జన సభకు భారీగా తరలి వెళ్లాలని కనీసం ఇంటికి ఒక్కరు చొప్పున వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపునకు స్పందించిన గ్రామాల రెడ్డి సంఘాల నాయకులు ఊరికి మూడు నాలుగు వాహనాలతో సభకు తరలి వెళుతామన్నారు. రెద్యాల గ్రామంలో జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడుముల సురేందర్ రెడ్డి, అల్లిపురం లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి ,ఉపేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,రాజవర్ధన్ రెడ్డి ,మధుకర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,వీరారెడ్డి ,వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# వెనుకబడిన రెడ్లకు చేయూతనివ్వాలి

**రెడ్ల రెండురోజుల సదస్సు ప్రారంభసభలో హోంమంత్రి నాయిని**

హైదరాబాద్: రెడ్లందరూ ఐక్యంగా ఉండి ఆర్థికంగా వెనుకబడినవారికి చేయూతనివ్వాలని, రెడ్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. శనివారం ప్రారంభమైన రెండు రోజుల సదస్సుకు నాయిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చాలా మంది రెడ్లు దయనీయ స్థితిలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత రెడ్డి సామాజిక వర్గంపై ఉందన్నారు. రాజ్ బహదూర్ వెంకట్‌రాంరెడ్డి వందేళ్ల క్రితమే భవిష్యత్ తరాల కోసం రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తాజాగా రెడ్డి హాస్టల్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ 15 ఎకరాల స్థలం ఇచ్చి నిధులు కేటాయించారని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే రెడ్డి సమాజం ఉన్నతమవుతుందన్నారు. గ్లోబల్ రెడ్డి కన్వెన్షన్ కన్వీనర్, మాజీ చీఫ్ సెక్రటరీ పి.రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న రెడ్లను ఆహ్వానిస్తూ గ్లోబల్ రెడ్డి కన్వెన్షన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో చదువుకు తగిన ఉద్యోగాలు, వృత్తి నైపుణ్యం, ఉచిత న్యాయ సలహాలు, సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యే యువతకు శిక్షణ ఇవ్వటం, పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించటం, తదితర అంశాలపై చర్చించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మాజీ ఐఏఎస్ అధికారి అజయ్ కల్లం మాట్లాడుతూ రెడ్లు పరస్పరం




ఢంకా మోగించి గ్లోబల్‌రెడ్డి కన్వెన్షన్‌ను ప్రారంభిస్తున్న నాయిని. చిత్రంలో రమాకాంత్ రెడ్డి

సహకారంతో ఉంటూ అవకాశాలను ఉపయోగించుకుని లబ్ధి పొందాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎం.శ్రీవాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ్యావ్యాప్తంగా అనేక మంది రె... అనైక్యతతో నష్టపోతున్నారన్నారు. కార్యక్రమం... అంతర్జాతీయ రెడ్డి సంఘాల సమాఖ్య అధ్యక్షురా... వసుంధర రెడ్డి, ఎడ్ల రఘుపతి రెడ్డి, నల్ల భాస్కర్ రె... కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

**నూతనకల్, ఫిబ్రవరి 23 (ప్రభ న్యూస్):** 26న ఆత్మకూరు(ఎస్) మండలం ఏనుబాముల ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించ తలపెట్టిన రెడ్ల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని రెడ్డి జాగృతి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని హలో రెడ్డి-చలో సూర్యాపేట గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురు కంటి నర్సిరెడ్డి, యాస ముత్తారెడ్డి, గార్లపాటి లింగారెడ్డి, కొమిరెల్లి విటల్ రెడ్డి, యాస నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, కొంపెల్లి రామిరెడ్డి, పగిళ్ల అశోక్ రెడ్డి, లింగారెడ్డి మహేష్ రెడ్డి, రాజ బహదూర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రెడ్డి, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తాం

- రెడ్డి సంక్షేమ భవనం ట్రైనింగ్ సెంటర్ గా మారుస్తాం
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మిర్యాలగూడ, వెలుగు:** ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల పేదలకు, అన్ని విధాలా భరోసా ఇచ్చేందుకు రెడ్డి, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై మరోసారి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాంచంద్ర గూడెం బై జంక్షన్ వద్ద రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి విజ్ఞాన, వికాస కేంద్రం



శంకుస్థాపన చేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

భవన నిర్మాణ పనులకు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయ సింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసింద్రు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడారు. రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణం నిమిత్తం ఇప్పటికే ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ. 50 లక్షలు ఇచ్చామని మళ్లీ ఇస్తామని చెప్పారు. అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా ట్రైనింగ్ సెంటర్ గా మారుస్తామని చెప్పారు. అనంతరం ఎంపీ ఉత్తమ్ మాట్లాడారు. భవన నిర్మాణ పనులకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్ఫాన్ విద్యాసంస్థల చైర్మన్, కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ ఎన్నికల్లో రెడ్డి జాగృతి అభ్యర్థి

హైదరాబాద్: అగ్రవర్ణ పేదలపై రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా హుజూర్‌నగర్ ఉపఎన్నికల్లో రెడ్డి జాగృతి తర పున అభ్యర్థిని నిలబెట్టి తమ నిరసన తెలుపనున్నట్లు రెడ్డి జాగృతి జాతీయ ప్రధాన కార్యదర్శి కొట్టం మధుసూదన్‌రెడ్డి తెలిపారు. రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టి ఆ నియోజకవర్గంలో ఉన్న 25% అగ్రవర్ణాల ఓట్ల మద్దతుతో ముందుకు పోతామన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం అగ్రవర్ణాల పేదలకోసం 10% రిజర్వేషన్లు కల్పించారని దాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నా తెలంగాణ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో రెడ్డి జాగృతి తెలంగాణ అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరీశ్ రెడ్డి, మహిళా విభాగం నేత కొత్త విద్యారెడ్డి, రాజేందర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

# 27 నుంచి రెడ్డి జాగృతి పాదయాత్ర

**నూతనకల్, న్యూస్‌టుడే:** రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కులస్థుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి కోరారు. . రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి మార్చి 6 వరకు నిర్వహించే పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. అనంతరం పాదయాత్ర గోడ పత్రికలను శనివారం విడుదల చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చురకంటి నర్సిరెడ్డి, మాదిరెడ్డి నర్సిరెడ్డి, యాస ముత్తారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో పాదయాత్ర గోడపత్రికలు విడుదల చేస్తున్న రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఉపల్‌రెడ్డి, తదితరులు

# హుజూర్‌నగర్ బరిలో రెడ్డి జాగృతి అభ్యర్థి.!



సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభ న్యూస్) :** గత ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గాన్ని ఆదుకుంటామని మాటిచ్చి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు సీఎం కేసీఆర్ విస్మరించారని రెడ్డి జాగృతి, ఈడబ్ల్యూసీ ఫోరం దుయ్యబట్టింది. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రెడ్డి జాగృతి జాతీయ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు విద్యరెడ్డితో మాట్లాడారు. ఎన్నికల వేళలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని నమ్మించి ఓట్లు వేయించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని తమను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు రెడ్డి సామాజిక వర్గానికి చేసిందేమీ లేదని కేవలం రాజకీయ స్వలాభం కోసం రెడ్డి సామాజిక వర్గానికి ఆశ పెట్టారన్నారు. హుజూర్‌నగర్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో రెడ్డి జాగృతి ఉపాధ్యక్షులు మాధవరెడ్డిని బరిలో నిలబెడుతున్నారని ప్రకటించారు. కేవలం రెడ్డి సామాజికవర్గానికి ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని తమ సమస్యల పరిష్కారానికై తమ సామాజిక వర్గానికి చెందిన రెడ్డి జాగృతి నాయకులు మాధవ రెడ్డి నిలబెట్టి గెలిపించుకుంటామని చెప్పారు. ఆర్టికల్ 16 ప్రకారం అన్ని వర్గాలకు న్యాయం చేయాల్సి ఉన్నా కేసీఆర్ ప్రభుత్వం కొంత మందికి లబ్ధి చేకూరుతుందని విమర్శించారు. అగ్రవర్ణాలలో కూడా పేదలున్నారని, వారిని దృష్టిలోకి తీసుకోవాలని రెడ్డి జాగృతి ఏపార్టీకి మద్దతు ఇవ్వకుండా జాగృతికి చెందిన మాధవరెడ్డిని నిలబెట్టి గెలిపించుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో రెడ్డి జాగృతి నాయకులు హరీశ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ కోటాను తగ్గిస్తే ఊరుకోం

**వంజిగుట్ట:** కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారమే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని అలా కాకుండా జనాభాను తక్కువ చూపించి తక్కువ రిజర్వేషన్లు అమలు చేస్తామంటే సహించేది లేదని రెడ్డి జాగృతి ప్రతినిధులు హెచ్చరించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రెడ్డి జాగృతి ప్రతినిధులు బుట్టెంగారి మాధవరెడ్డి, అనంత రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని భావించడం సంతోషకరమన్నారు. తెలంగాణలో గతంలో నిర్వహించిన సకలజనుల సర్వేలో ఓసీలు కేవలం 4 నుంచి 5 శాతం మాత్రమే ఉన్నారనే సాకుతో 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. మరోసారి సర్వే నిర్వహించి ప్రస్తుత జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను



అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్.సుదీర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కొత్త విద్యారెడ్డి, దీపిక రెడ్డి, పద్మారెడ్డి, భూపాల్ రెడ్డి, వంగా వెంకట్ రెడ్డి, రవిచెందర్ రెడ్డి, దేవి రెడ్డి, వెంకటరమణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26న రెడ్డి ఆత్మీయ సభ

బాలాజీనగర్(సూర్యాపేట), న్యూస్‌టుడే: నెమ్మికల్‌లో ఈ నెల 26న జరిగే రెడ్డి ఆత్మీయ సభను జయప్రదం చేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల ఉప్పల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో ఆ



**సూర్యాపేటలో రెడ్డి ఆత్మీయ సభ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రెడ్డి జాగృతి సంఘ నాయకులు**

సంఘం ఆధ్వర్యంలో శనివారం సభ గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. రూ.ఐదు వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సురకంటి నర్సిరెడ్డి, గోదాల రంగారెడ్డి, పగిళ్ల గన్నారెడ్డి, రామ్‌రెడ్డి, సైదిరెడ్డి, ముకుందరెడ్డి పాల్గొన్నారు.

## 'హుజూర్‌నగర్'లో రెడ్డి జాగృతి, ఈడబ్ల్యూఎస్ పోటీ

పంజాగుట్ట, సెప్టెంబర్26 (ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాల్లోని ఆర్థిక బలహీన వర్గాల(ఈడబ్ల్యూఎస్)కు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా హుజూర్‌నగర్ అసెంబ్లీకి జరిగే ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని నిలుపుతున్నామని రెడ్డి జాగృతి, ఈడబ్ల్యూఎస్ ఫోరమ్‌లు ప్రకటించాయి. అభ్యర్థిగా రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి పేరును రెడ్డి జాగృతి జాతీయ ప్రధాన కార్యదర్శి కొట్టం మధుసూదన్‌రెడ్డి ప్రకటించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరీశ్‌రెడ్డి, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు కొత్త విద్యారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు 8 నెలల క్రితం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిందని, నేటికీ రాష్ట్రంలో ఆ రిజర్వేషన్లను అమలు చేయకపోవడంతో అగ్రవర్ణ పేదలు విద్యా, ఉద్యోగ రంగాల్లో అవకాశం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్, అప్పటి హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, నేటికీ ఆ హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. సమావేశంలో రెడ్డి జాగృతి యువజన విభాగం అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి , విద్యార్థి విభాగం అధ్యక్షుడు అభిలాష్



...లో అభివాదం చేస్తున్న సినీనటి జయప్రద

...యత్‌నగర్‌లోని తారామతిపేటలో ఆదివారం రెడ్ల సమరభేరి సభ ...ర్వహించారు. హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డితోపాటు పలువురు ...జా ప్రతినిధులు పాల్గొన్నారు. సినీ నటి జయప్రద ప్రత్యేకాకర్షణగా ...నిచారు. రెడ్డి కులస్థులు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చారు.
– సాక్షి, సిటీబ్యూరో

## రెడ్ల సమరభేరి



సమరభేరి సభకు తరలివస్తున్న దృశ్యం...





## రెడ్డిజాగృతి పాదయాత్రను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-నూతనకల్**

రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ఈనెల 27 నుండి మార్చి 30 వరకు కొనసాగే పాదయాత్రను విజయవంతం చేయాలని రెడ్డి జాగృతి పాదయాత్ర నిర్వహణ కమిటీ చైర్మెన్ ఎడ్ల ఉప్పల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్ మాదిరిగానే రెడ్డికార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరా రు. రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి నిరుపేద రెడ్డి కులస్తులకు విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర ఈ నెల 27న



ఉప్పల్‌రింగ్ రోడ్డు వద్ద నుండి ప్రారంభమై మార్చి 6న జనగామలో భారీ బహిరంగసభతో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి సుర్కంటి నర్సిరెడ్డి, రెడ్డి జాగృతి సంఘం మండలనాయకులు యాస ముత్తారెడ్డి, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, సామ ఉపేందర్‌రెడ్డి, యాస నారాయణరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ బరిలో రెడ్డి జాగృతి అభ్యర్థి....... !

ఖైరతాబాద్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి ) :
గత ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి ఆదుకుంటామని మాటిచ్చి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటివరకు సీఎం కేసీఆర్ అర్ విస్మరించారని రెడ్డి జాగృతి,ఈ డబ్ల్యూ సి ఫోరం దుయ్యబట్టింది. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రెడ్డి జాగృతి జాతీయ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు విద్య రెడ్ల తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ కులలోపేదవారిగా పుట్టడం మా తప్పా..

**మిత్రులారా పేరుకు అగ్రకులాలట.... నిత్యం అష్ట కష్టాలు అగ్రకులాల అనబడే వారిలో పేదవాడిగా పుట్టడం జన్మంతా నేరమా?**

**మనం ఏ కులంలో జన్మిస్తున్నది మన జన్మ గురించి మనకు ఏమైనా తెలుసా?**

**అలాంటప్పుడు అగ్రకులాలు అనబడే వారిలో ఉన్న పేదవారు ఆర్థిక సహాయానికి కూడా అనరులా?**

**అలా కానప్పుడు మిగిలిన వర్గాలకు అమలు చేస్తున్న కార్పొరేషన్లు అభివృద్ధి సంక్షేమ పథకాలు అగ్రవర్ణ పేదలకు ఎందుకు వర్తింప చేయరు?**

**అగ్రకులాలు అనబడే వారిలో పేదవారుగా పుట్టడం నేరమా? కులం పేరు చెప్పుకోవడమే తప్పు?**

కామారెడ్డి. జయం న్యూస్. ఫిబ్రవరి.29.24.
స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలైనప్పటికీ అగ్రకులాలుగా పిలవబడే రెడ్లు బ్రాహ్మణులు వెలమలు క్షత్రియులు కమ్మ నాయుడు రాజులు బలిజ వైశ్యులు ఒంటరి కాపు రకరకాల రాష్ట్రాలలో రకరకాల జాతులు అగ్రవర్ణాలు దేశంలో ఉన్నాయి వీరిలో అనేకమంది పేదలు వ్యవసాయ కూలీలుగా రిక్షా వాలలుగా ఆటోడ్రైవర్ గా లారీ క్లీనర్గా తాపీ మేస్త్రీలుగా హెూటల్లో సర్వీస్ బాయిలు గా తోపుడు బండ్లు తోలుతూ పాన్ షాపులు నడుపుతూ తదితర వృత్తులలో తమ జీవనం సాగిస్తున్నారు కటిక దరిద్రంతో ఆకలితో అలమటిస్తూ కనీస కూడు గూడు గుడ్డ వసతులు లేకుండా కోట్లాదిమంది ఉన్నారన్నది వాస్తవం కాదా?
వీరిలో కూడా ఆకలి చావులు ఆత్మహత్యలు కొక్కోలలనేది దాచిన కూడా దాగని సత్యం. నేడు అగ్రకులాలు అనబడే పేద విద్యార్థులు చదువుకోవడానికి కనీసం సంక్షేమ హాస్టల్లో కూడా లేవు హైస్కూల్లో ప్రైమరీ స్కూలు స్థాయిలో చదివే స్తోమత లేక తమ చదువులకు స్వాతి చెప్పి చిన్నతనంలోనే కూలీలుగా మారుతున్నారు పేరుకు అగ్రకులాల అనబడే వారిగా పిలువబడినప్పటికీ వారిలో కూడా కోట్లాదిమంది పేదవారు ఉన్నారు తగిన వసతులు వనరులు లేని కారణంతో తమ చదువులను ఆపేస్తున్నారు. చదువుకోవాలని ఆసక్తి ఉన్నప్పటికీ చదివించే స్తోమత లేనందున లక్షలాదిమంది పేథ విద్యార్థులు విద్యకు నోచుకోకపోవడమే కాక ఉన్నంత విద్యను అగ్రవర్ణ పేద విద్యార్థులు అభ్యసించలేకపోతున్నారు.

**అగ్రకులాలనేపంతో అభివృద్ధికి దూరం:**

అగ్రకులాలు అనబడే వారిలో సుమారు 80% మంది పేద కుటుంబాలు ఉన్నాయని అనేక సర్వేలు తెలుపుతున్నాయి. వారికి రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. పెరుగుతున్న ఫీజులు కట్టలేక హాస్టల్లు వసతులు లేక ఉన్నత చదువులకు నోచుకోలేక. తమ బాధను ఎవరికీ చెప్పుకోలేక ఉద్యోగాలు ఉపాధి లేక నరకయాతన పడుతున్నారు. రాజ్యాంగం ప్రతి పౌరునికి ఉచిత విద్యను అందించాలని పేర్కొన్నప్పటికీ నేడు అది అగ్రవర్ణ పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారింది. దీనితో వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైంది. అగ్రవర్ణ ప్రజలు పన్నులు చెల్లించడం లేదా? వారు ఈ ఈ దేశ పౌరులు కారా? అని ప్రశ్నిస్తున్నాం దీనిని బట్టి చూస్తే అగ్రవర్ణాలనే నేపంతో ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్న తీరు పచ్చగట్టి వివక్షకు గురిచేస్తున్నట్లు తేటతెల్లమవుతుంది.స్వతంత్రం వచ్చిన నాటినుండి ఇప్పటివరకు అగ్రవర్ణ పేదల పట్ల రాజకీయ పార్టీలు పాలకవర్గాలు నిర్లక్ష్యం చూపి నిరాదరణకు గురిచేసిన మాట వాస్తవం. ఈ నేపథ్యంలో అడుగంటిపోయిన అగ్రవర్ణాల పేదల హక్కుల సాధన కోసం నేను అనగా పెంజర్ల మహేందర్ రెడ్డిని అనబడే నేను అగ్రవర్ణ పేదల కోసం 2009లో అగ్రవర్ణ పేదల సంక్షేమ సమితిని ఆవిర్భవించడమైనదీ. తిన్న తినకుండా ఉన్నా లేకున్నా రిజర్వేషన్లే లక్ష్యంగా అగ్రవర్ణ పేదలేనా దేంగా అగ్రకులాల ప్రజా ప్రతినిధులు అగ్రవర్ణ పేదలకు ఒరగబెట్టింది ఏమీ లేదు.?అగ్రకులాలు అనబడే వారు కొద్దిమంది ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రులు మంత్రులు అయినంత మాత్రాన అగ్రకులాల అనబడే పేదలకు ఒరగబెట్టిందేమి లేదనేది నిలువుటద్దంలో నగ్న సత్యం. వారు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు అగ్రవర్ణ పేదలను విస్మరించారు. కొద్ది శాతం మంది ధనవంతులను దృష్టిలో పెట్టుకొని బీదవారిని నిర్లక్ష్యానికి గురి చేయడం వారికి కనీస వసతులు కల్పించకపోవడం ప్రభుత్వం అగ్రకులాలుగా పిలువబడే పేదల పట్ల వివక్ష చూపడం తప్ప మరొకటి కాదు.

**కులం కూడు పెడుతుందా?**

అగ్రకులాలు అనబడే వాళ్లలో కొద్దిమంది ధనవంతులు అధికారం అనుభవించేవారు ఉన్నా. ఆ ధనవంతులు మరియు అధికారం అనుభవించేవారు అగ్రకులాలు అనబడే పేదలకు తినడానికి అన్నం పెడుతున్నారా? కట్టుకోవడానికి బట్టలు ఇస్తున్నారా?ఉండడానికి ఇల్లు ఇస్తున్నారా? అలాంటి దాఖలాలు ఏమీ లేవు కాబట్టి కులం కూడు పెట్టదని అగ్రకులాలు అనే ముసుగు తొడిగి ప్రభుత్వాలు వీరికి తీరని అన్యాయం చేస్తున్నాయి.

**ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ ప్రజలారా యువకుల్లారా మేధావులారా మేల్కొండి హక్కుల సాధన కోసం ఉద్యమించండి.**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 ప్రకారంగా సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు. అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సంక్షేమ రాజ్యానిది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఫలాలు సమాజంలోని బీద వారందరికీ కులమతాలకతీతంగా సమానంగా అందాలని నొక్కి చెప్పారు. అప్పుడే సంక్షేమ రాజ్యాంగ పిలవబడుతుందని అన్నారు. అర్థికంగా వెనుకబడిన పేద ప్రజలారా ఇప్పటికైనా మేల్కొండి విద్య ఉద్యోగం ఉపాధి ప్రజాప్రతినిధ్యంలో రిజర్వేషన్లతో పాటు మిగిలిన వర్గాలకు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు. రావలసిన ఫీజు ట్యూషన్ ఫీజులు మస్తు చార్జీలు కళాశాల పాఠశాల హాస్టళ్ల కోసం అగ్రవర్ణ పేద సౌకర్యాల కోసం ఉద్యమించవలసిన అవసరం ఆసన్నమైంది దిక్కుతోచని స్థితిలో 12 మన పేద ప్రజలు పడుతున్న బాధలను వెలుగెత్తి చాటాల్సిన బాధ్యత మన బుజ్జా స్కందాల పై నా ఉంది. బాధలను దిగమింగే కష్టాల కడలిలో కొనసాగుతున్న మన జీవితాన్ని ఇలాగనే మౌనంగా భరిద్దామా? యువతరం శిరమెత్తితే నవతరం గలమెత్తితే సమాజంలో సాధించనిదేలేదు. అన్న మహాకవి మాటలను మదిలో తలుచుకొని మన హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం సంఘటితమై ఉద్యమించవలసిన అవసరం ఆసన్నమైంది రండి కదలి రండి తమ హక్కుల సాధన కొరకు ఉద్యమించండి.

**ప్రధాన డిమాండ్లు**

1 అగ్రవర్ణ పేదలకు విద్య ఉద్యోగ ఉపాధి హార్దిక సామాజిక రాజకీయ రంగాలలో 10% రిజర్వేషన్లు అన్ని రంగాలలో పూర్తిగా అగ్రవర్ణ పేదలకే అమలు చేయాలి అలాగే అభివృద్ధి సంక్షేమ పథకాలను వర్తింప చేయాలి.
2 అగ్రవర్ణ పేదల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్రాలలో కార్పొరేషన్ కమిషన్ తో పాటు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.
3 ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వలె అగ్రవర్ణ పేద విద్యార్థులకు కూడా గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడంతో పాటు స్కాలర్షిప్లు మెస్ చార్జీలు అందజేయాలి.
4 అగ్రవర్ణ పేద విద్యార్థుల సంక్షేమానికి కేంద్రంలో రాష్ట్రంలో ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరగాలి. ఎస్సీ ఎస్టీల తరహాలో అగ్రవర్ణ పేదలకు సబ్ ప్లాన్ ప్రకటించాలి.
5 ప్రభుత్వం ద్వారా జరిగే అన్ని నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ బీసీల వలె వయోపరిమితి నిబంధనలు పర్వత మార్పులు అగ్రవర్ణాల పేదవారికి కూడా వర్తింప చేయాలి.
6 అగ్రవర్ణ విద్యార్థులకు తక్షణమే హాస్టల్ వసతి సౌకర్యాలు కల్పించాలి అలాగే మహిళా విద్యార్థులకు ప్రత్యేక అస్తులు ఏర్పాటు చేయాలి.
7 అగ్రవర్ణ పేదలకు స్వయం ఉపాధి పాలన వడ్డీకి రుణ సౌకర్యం గృహ వసతి కల్పించాలి అన్ని కులాలకు ఇస్తున్న మాదిరిగానే పనిముట్లలో మరియు ఎరువులను సబ్సిడీ ఇవ్వాలి అగ్రవర్ణ పేదలకు కుటీల పరిశ్రమలకు ఇతరులకు ఇస్తున్న మాదిరిగానే సబ్సిడీలు ఇవ్వాలి ఇవి అగ్రవర్ణ పేదల ప్రధానమైన డిమాండ్ ఈ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించి కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తాయని ఆశిస్తున్నాను మిత్రులారా నేను కోరే న్యాయబద్ధమైన డిమాండ్లు అయితే ఈ మెసేజ్ ని ప్రతి ఒక్క అగ్రవర్ణ ప్రజలకు చేరవలసిందిగా మనవి బుట్టెంగారి మాధవరెడ్డి

రెడ్డి జాగృతి -వ్యవస్థపాక అధ్యక్షుడు
Cell : 9533099999 No:-9290906777.

## పేద రెడ్లను ఆదుకునేందుకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న తాడూరి శ్రీనివాస్

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 25 :** పేద రెడ్లను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రెడ్డి జాగృతి జాతీయ అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ అధ్యక్షతన 'పేద రెడ్ల సమస్యలు, వాటి పరిష్కారాలు, ప్రభుత్వ పాత్ర' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే కాకుండా రెడ్లలో సైతం పేద వర్గాలున్నాయని, వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, సేవా లాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్, రచనా రెడ్డి, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణాల పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

**మన తెలంగాణ/సోమాజిగూడ :** అగ్రవర్ణాలలో ఉన్న పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, రిజర్వేషన్‌లకు రెడ్డి వర్గంలోని పేదలు దూరమవుతున్నారని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లోపేదరెడ్ల సమస్యలువాటి పరిష్కారాలు ప్రభుత్వ పాత్రపై జాతీయాధ్యక్షులు పట్ట శ్రీనివాస్‌రెడ్డి అధ్యతన నిర్వహించిన రౌండ్ టెబుల్ సమావేశంలో మాజి జస్టిస్‌ఈశ్వరయ్య, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, తెలంగాణ మాదిగ దండోర అధ్యక్షులు సతీష్‌మాదిగ, తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక అధ్యక్షులు సంజీవ నాయక్, అడ్వకేట్ రచనారెడ్డి, ప్రేమ్‌కుమార్‌గుప్త తదితరులు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అటు దళితిలుగాని, ఇటు అగ్రవర్ణ పేదలకు దక్కడం లేదని జస్టిస్ ఈశ్వరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టి బీసీ, అగ్రవర్ణ పేదలు కలిసి కట్టుగా పోరాడితే రాజ్యాధికారం దక్కుతుందన్న ఆశా భావం వ్యక్తం చేశారు.2024లో రాజ్యాధికారం సాధించడం కోసం అందరు ఐక్యంగా ముందకు సాగాలని పిలుపునిచ్చారు. రెడ్డి కుల స్థులు ఎంతో మంది నిరు పేదలున్నారని, ఆ విషయాన్ని ఏ రాజకీయ పార్టీ గుర్తించడం లేదని రెడ్డి జాగృతి అధ్యక్షులు పిట్ట శ్రీనివాస రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఇచ్చిన ఫలాలు అందరికి దక్కేలా తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శి కొట్టం మధుసూదన్‌రెడ్డి,మాదవరెడ్డి, తిరుమల్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుహామీని టీఆర్ఎస్ పాక్షిక మ్యానిఫెస్టోలో చేర్చడాన్ని హర్షిస్తూ మంత్రి కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న ఎంపీలు సీహెచ్ మల్లారెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మండలిలో చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, జెడ్పీ టీసీ సంజీవరెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, భాగ్యరెడ్డి తదితరులు

## రెడ్డి కార్పొరేషన్ హామీపై హర్షం

- మ్యానిఫెస్టోలో చేర్చడంతో అగ్రవర్ణాల్లో ఆనందం
- మంత్రి కేటీఆర్‌కు వెల్లువెత్తుతున్న అభినందనలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ కంటోన్మెంట్:** టీఆర్ఎస్ ఎన్నికల పాక్షిక మ్యానిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీఇవ్వడంపై రెడ్డి ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రగతిభవన్‌లో శనివారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఎంపీలు సీహెచ్ మల్లారెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మండలిలో చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సంజీవరెడ్డి, మేడ్చల్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొకట్ల చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, భాగ్యరెడ్డి తదితరులు ధన్యవాదాలు తెలిపారు. అగ్రవర్ణాల్లోనూ పేదలు ఉన్నారని, వారిని గుర్తించడం హర్షించదగ్గ విషయమని రెడ్డి ప్రతినిధులు పేర్కొన్నారు. రెడ్ల సంక్షేమానికి కార్పొరేషన్ ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు రెడ్డి సామాజికవర్గం అండగా ఉంటుందని చెప్పారు. రెడ్డి, వైశ్య కార్పొరేషన్‌తోపాటు కార్పస్‌ఫండ్ ఏర్పాటుచేస్తామని మ్యానిఫెస్టోలో చేర్చడంతో అగ్రవర్ణ పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీ మల్లారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆయా సంఘాలు, ప్రజల నుంచి వచ్చిన వినతులనే మ్యానిఫెస్టోలో చేర్చడం, ఇప్పటివరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే టీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తాయని ధీమా వ్యక్తంచేశారు.




## ఘనంగా యోగివేమ జయంతి

### నివాళులు అర్పించిన తెలంగాణ రెడ్డి జాగృతి

**కూకట్‌పల్లి, జనవరి 19 (మెట్రో ఉదయం):** యోగి వేమ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహం వద్ద తెలంగాణ రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు

## ఈడబ్ల్యూఎస్‌కు కోటాపై తీర్పును సమీక్షించబోం

**దిల్లీ:** విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు 10 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూ గతంలో ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. మునుపటి తీర్పుపై సమీక్ష జరపడానికి ఎలాంటి ప్రాతిపదిక కనిపించడంలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ దావాలను 'ఓపెన్ కోర్టు'లో విచారణకు లిస్ట్ చేయాలన్న వినతిని కూడా న్యాయమూర్తులు తిరస్కరించారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు ప్రభుత్వం 2019లో రిజర్వేషన్లను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విభాగాల్లోని పేదలను ఈ కోటా నుంచి మినహాయించారు. దీన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై 2022 నవంబరు 7న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పు ఇచ్చింది. ఈడబ్ల్యూఎస్‌కు కోటాను సమర్థించింది.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఘట్‌కేసర్ రెడ్డి సంఘం తీర్మానం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 15): రెడ్ల సామాజికవర్గ సంక్షేమం కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఘట్‌కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షులు కొంతం రాంరెడ్డి కోరారు. మంగళవారం ఘట్‌కేసర్ రెడ్డి సంఘం భవనంలో అధ్యక్షులు కొంతం రాంరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. అంతకుముందు 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భవనం ముందు జాతీయ పతాకాన్ని కొంతం రాంరెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మాణం చేశారు. రెడ్డి కార్పొరేషన్ కొరకు పొరాడుతున్నా రాష్ట్ర రెడ్డి సంఘాల కార్యవర్గాలకు మద్దతుగా నిలవాలని తీర్మాణించినట్లు రాంరెడ్డి తెలిపారు.

ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ రెడ్డి సామాజిక వర్గాన్ని ఆదుకునేందుకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనేఫెస్టోలో ప్రకటించి ఇప్పటి వరకు ఏర్పాటు చేయపోవడం సరికాదన్నారు.

ఈ సమావేశంలో ఘట్‌కేసర్ రెడ్డి సంఘం ముఖ్యసలహాదారులు, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ప్రధానకార్యదర్శి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మారం లక్ష్మారెడ్డి, కొమ్మిడి రాఘవరెడ్డి, కొమ్మిడి శశికాంత్‌రెడ్డి, గడీల సంజీవరెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మిడి రాజేశ్వర్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు కొంతం అంజిరెడ్డి, ఎఫ్ఎస్‌సిఎస్ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, కట్ట జనార్ధన్‌రెడ్డి, కంభం లక్ష్మారెడ్డి, గడీల రాంచంద్రారెడ్డి, చింతల మహిపాల్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి జాగృతి ఉద్యమ ఆశయాలు

1. విద్యా - ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం.
2. విద్యార్థులకు ప్రభుత్వ స్టడీ సర్కిళ్ళు ఏర్పాటు, గురుకులాల ఏర్పాటుకు కృషి
3. అర్హత, ప్రవేశ పరిక్షలలో వయోపరిమితి - కటాఫ్ మార్కుల సడలింపు కోసం పోరాటం.
4. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ విద్యార్థులకు పూర్తిస్థాయి ఫీజు రియంబర్స్‌మెంట్ ఏర్పాటుకు కృషి
5. పొలంబాటలో ప్రమాదవశాత్తూ మరణించిన అన్నదాత కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా కోసం కృషి.
6. స్వయం ఉపాధి - సహకారరంగాలలో ప్రభుత్వం నుండి చేయూతకు కృషి.
7. ప్రత్యేక నిధులతో, ప్రత్యేక రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు, పేదరెడ్లకు చేయూత.
8. 60 సం.లు నిండిన అన్నదాతకు "అన్నదాత గౌరవ పెన్షన్" పథకం కింద రూ.5000/-గౌరవభృతి కోసం కృషి.
9. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయరంగంతో అనుసంధానం చేయాలి.
10. విద్యార్థులకు విదేశీ ఉన్నత విద్యకోసం 20 లక్షల రూపాయల విదేశీ విద్యానిధి కేటాయించాలి.
11. రైతు సంక్షేమం - ఆరోగ్యపథకాల అమలులో సమాన వర్తింపుకోసం కృషి.

మిత్రమా... రెడ్డి జాగృతి మొదలుపెట్టే సమయంలో సాధించాలని పెట్టుకున్న ఆశయాలను ఎన్నో సాధిస్తూ,
రెడ్ల బంగారు భవిష్యత్తుకు బాటలుగా, రెడ్ల సంక్షేమ సాధనకై ఇంకెన్నో సాధించబోవు ఆశయాల దిశగా అడుగులేద్దాం.

# రెడ్డి కులస్తుల ప్రతిజ్ఞ చేద్దాం - కలిసినడుద్దాం

రెడ్డి కుటుంబ సోదరులైమైన మేము పరస్పర గౌరవంతో ఆప్యాయత మరియు అభిమానాలతో పకలరించుకుంటామనీ,
ఒకరిపట్ల ఒకరు పరస్పర ద్వేషాలను విడనాడి ప్రేమపూర్వకమైన స్నేహభావం, సోదరభావంతో మెలుగుతామనీ,
ఒకరికొకరు ఆపదలలో అండగా నిలుస్తామనీ, అలాగే కష్టసుఖాలలో మనస్ఫూర్తిగా తోడుంటామనీ,
ఒకరికొకరు వ్యక్తిగత అభివృద్ధి కొరకు పరస్పర సహాయసహకారాలు అందించుకుంటూ, చేయిచేయి కలిపి ఐక్యమత్యంగా మెలుగుతామనీ,
రెడ్డి సమాజం మొత్తం గర్వించే విధంగా అన్ని కులాలతో, మతాలతో సహకరించి, సమాజశ్రేయస్సు కొరకు పాటు పడతామని ప్రతిజ్ఞ చేస్తున్నాము.

రెడ్డి జాగృతి
The Power of Reddy's
Reddyjagruthi
www.reddyjagruthi.org.in reddyjagruthi9@gmail.com
Contact No: 95330 99999, WatsApp No: 92909 06777

Reddy & Reddy MATRIMONY

Most Trusted Matrimony for NRIs and High Profile Reddys

# Reddy & Reddy Matrimony











Sanjeeva Reddy Bukka
managing partner

+ 91 93 68 111 222

info@reddyandreddymatrimony.com

www.reddyandreddymatrimony.com

D.No : 8-2-293/82/A, Plot No. 22A,
Sri Padmavathi Nilayam, Falt No: S1,
Road No.5, Jubilee Hills, Hyderabad - 500034.

**Associated with Reddy Business Network- RBN**

AGASTYA HOSPITALS
Driven to transform healthcare

AMUKA ORTHOPEDIC CENTER
DR. G SUDHAKAR REDDY





# ROBOTIC
## KNEE & HIP REPLACEMENTS

By

**Dr Gurram Sudhakar Reddy**
MS. Ortho.
Consultant Robotic Joint Replacement, Arthroscopy & Spine Surgeon

- TOTAL KNEE REPLACEMENTS
- TOTAL HIP REPLACEMENTS
- SHOULDER SURGERIES
- ARTHROSCOPY
- TRAUMA
- SPINE SURGERIES

Agastya Hospitals
# 102, 103, Omkar Nagar,
Nagarjuna Sagar Road,
LB Nagar, Hyderabad - 500079
99666 95005
agastyahospitals.com

Amuka Orthopedic Center
Plot 28, H.No: 6-4-331/1WP,
Near Red Tank, CBI Colony,
Vanasthalipuram, Hyderabad - 500070
9354 108 108
amuka.in